వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 08 ఆగస్టు 2023

## అభివృద్ధి చేసే ప్రభుత్వాన్ని ఆదరించండి

**పీలేరు, జూలై19 ప్రభాతవార్త:**



ప్రభుత్వ అభివృద్ధి గురించి వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాధరెడ్డి

పేదలకు అభివద్ధి చేసే ప్రభుత్వాన్ని ఆదరించాలని మాజీ ఎమ్మెల్యే జీవిశ్రీనాధరెడ్డి. జీవి.రాకేష రెడ్డి సోమవారం పట్టణంలోని 11వ వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమం గురించి వివరించారు. స్థానికంగా ఉన్న సమస్యలను తమ దష్టికి వచ్చినటువంటివి తక్షణమే పరిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేశారని అన్నారు.పార్టీలకు అతీతంగ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి పారదర్శకంగా అందుతున్నాయని , మళ్లీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచి హబీబ్‌బాషా, వైస్ ఎంపీపీ ఎన్‌వి. చలపతి, కష్ణారెడ్డి, కంభం భాస్కర్‌రెడ్డి, మహితానంద్, విక్టరీ వెంకటరమణారెడ్డి తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువకునిపై హత్యాయత్నం

**మదనపల్లెక్రైం, ఆగస్టు 7 ప్రభాతవార్త :**



ఓ యువకునిపై గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పంటించి హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ సంఘటన సోమవారం మండలంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు మండలంలోని బసినికొండ పంచాయితీ డ్రైవర్స్ కాలనీకి చెందిన ముస్తాక్ కుమారుడు అల్తాప్(18) చిత్తూరుజిల్లా పెద్దపంజాణి సమీపంలోని మదర్‌సాలో ఖురాన్ చదువుతున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం బస్సులో మదరసాకు వెలుతుండగా దారిలో ఇద్దరు వ్యక్తలు అతన్ని బస్సులో నుంచి కిందకు దించి గొడవ పెట్టుకొన్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య మాటామాటా పెరిగి పథకం ప్రకారం వెంట తెచ్చిన పెట్రోల్ అతనిపై పోసి నిప్పంటించి హత్యాయత్నానికి పాల్పడ్డారు. గమనించిన స్థానికులు మంటలను ఆర్పి బాదితున్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్తితి విషమంగా ఉండడంతో బెంగుళూరుకు రెఫర్ చేశారు. విషయం తెలుసుకొన్న డిఎస్‌పి కేశప్ప, తాలూకా సిఐ సతన్యనారాయణలు ఆసుపత్రికి చేరుకొని యువకుడిని పరామర్శించి ఘటనపై ఆరా తీశారు. అయితే యువకుడు కొద్ది రోజులుగా ఓ బాలికతో చనువుగా ఉండడంతోనే ఆమె కుటుంబసభ్యులు ఇతనిపై కక్ష పెంచుకొని ఇలాంటి ఘటనకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# చిత్తూరుజిల్లా ఏమైనా పెద్దిరెడ్డి రాజ్యమా

### దాడులు, అల్లర్లు చేసి మీరే బంద్ చేస్తారా - సిఎం,మంత్రి, డిఐజి, ఎస్‌పిలపై కేసు నమోదు చేయాలి

### టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యేలు ధ్వజం



విలేకర్లతో మాట్లాడతున్న టిడిపి నాయకులు, గాయాలకు గురైన వారిని పరామర్శిస్తున్న నాయకులు

**మదనపల్లె, ఆగస్టు 7 ప్రభాతవార్త :**

చిత్తూరుజిల్లా ఏమైనా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజ్యమా అంటూ టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కాలువ శ్రీనివాసులు, ఆర్.శ్రీనివాసరెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టుల పరిశీలన పర్యటనలో భాగంగా ఐదురోజుల క్రితం అంగళ్ళు, పుంగనూరులో పర్యటించినప్పుడు వైకాపా నాయకులు, కార్యకర్తలు చేసిన దాడులకు గాయాలకు గురై ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న టిడిపి కార్యకర్తలను వీరు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ జడ్‌ప్లెస్ క్యాటిగిరి ఉన్న తమ నాయకుడు ఇరిగేషన్ ప్రాజెక్టుల పరిశీలనలో భాగంగా అంగళ్ళు, పుంగనూరుకు వస్తే వైసిపి నాయకులు పక్కా ప్లాన్ ప్రకారం రాళ్ళదాడి చేసి టిడిపి కార్యకర్తలను తీవ్రంగా గాయపరచడం జరిగిందన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అరాచకాలకు రోజులు దగ్గరపడుతున్నాయన్నారు. ప్రతిపక్ష నేత రాష్ట్రంలో ఎక్కడైనా తిరగవచ్చునని ఇక్కడ మాత్రం అడ్డుకోవడం ఏమాత్రం సమంజసంగా లేదన్నారు. బాబు పర్యటనలో వైసిపి కార్యకర్తలు జెండాలు పట్టుకొని దాడులకు పాల్పడడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో పలువురు తీవ్రంగా గాయపడడం కూడా జరిగిందన్నారు. పుంగనూరులో దాడులు చేసి వారే బంద్ చేయించడం ఎంతవరకు సమంజసం అన్నారు. దాడులు వారే చేసి 70మంది టిడిపి నాయకులు, కార్యకర్తలపై కేసులు నమోదు చేయడం ఎస్‌పి రిశాంత్‌రెడ్డికే దక్కిందన్నారు. ఎస్‌పి కూడా వైకాపా నాయకులకు తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఏద్దేవా చేశారు. 2014కు ముందు పిఎల్ఆర్ కంపెనీ పూర్తిగా దివాలా తీసే స్తితలో ఉండగా అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడే ఆ కంపెనీకి ఉన్న పెండింగ్ బిల్లులు చేయించి ఆదుకొన్నారన్నారు. పెద్దిరెడ్డి దుర్మార్గ చర్యలకు త్వరలోనే ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. గవర్నర్ పెద్దిరెడ్డి మంత్రి పదవిని భర్తరప్ చేయాలని డిమాండ్ చేశారు. తంబళ్ళపల్లె నియోజకవర్గంలో ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి భూకబ్జాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఎటు చూసినా నియోజకవర్గంలో ఇసుక మాఫియా, భూకబ్జాలు తండోప తండాలుగా జరుగుతున్నాయన్నారు. చంద్రబాబునాయుడు బైపాస్ మార్గంలో కాన్వాయ్ వెలుతుంటే వైకాపా నాయకులే రెచ్చగొట్టి ఘర్షణలకు దారి తీశారన్నారు. పులివెందలలో చంద్రబాబు సభ సక్సస్ కావడంతో ముఖ్యమంత్రికి కూడా వణుకు పట్టుకొందన్నారు. అరాచకాలను ప్రోత్సహించిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి, డిఐజి అమ్మిరెడ్డి, ఎస్‌పి రిశాంత్‌రెడ్డిలపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు టిడిపి ఇన్‌చార్జ్ పులివర్తినాని, అనంతపురం టిడిపి ఇన్‌చార్జ్ వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, మాజీ ఎమ్మెల్యేలు షాజహాన్‌బాషా, సుగుణమ్మ, పూతల పట్టు టిడిపి అభ్యర్థి మురళీమోహన్, నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యానికి గురైన ఝరికోన ప్రాజెక్టు దుస్థితి





**రాయచోటి, ఆగస్టు 7 ప్రభాతవార్త :**

కరువు ప్రాంత రైతుల,ప్రజల కష్టాలు కడగండ్లు తీర్చాలని రాయచోటి నియోజకవర్గం ప్రాంతంలోని ,ప్రజా సంఘాలు, రైతు సంఘాలు, హక్కుల సంఘాలు,రాజకీయ పార్టీలు ఉద్యమాల రూపంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో సాగునీటి ప్రాజెక్టుల కోసం స్వయంగా ఉద్యమాలు నడిపిన, ప్రాజెక్టులపై సంపూర్ణ అవగాహన, బలీయమైన ఆకాంక్ష ఉన్న వ్యక్తి ఆనాడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వైయస్ రాజశేఖరరెడ్డి 2005 సంవత్సరంలో ఝరికోన ప్రాజెక్టు నిర్మాణానికి పరిపాలన అనుమతులు,46 కోట్ల రూపాయల ఆర్థిక నిధులు మంజూరు చేశారు .2006 సంవత్సరం ప్రాజెక్టు నిర్మాణానికి టెండర్లు పిలిచి తూముగాని, గేట్లుగాని లేని ప్రాజెక్టు రూపకల్పనతో పనులు మొదలు పెట్టె సందర్భంలో సమాచార హక్కు చట్టం ద్వారా తెలుసుకున్న సుండుపల్లె మండల ప్రజలు, రైతులు, రైతు సంఘాలు, ప్రజా సంఘాలు,హక్కుల సంఘాలు, రాజకీయ పార్టీలు,రాజకీయ నాయకులు బహుదా జలసంరక్షణ%ఢ% జలసాధన సమితిగా ఏర్పడి పోరాటం చేసి బహుదా నది ఆధారిత సాగుభూముల సంరక్షణ కోసం, దిగువ ప్రాంత హక్కుల పరిరక్షణ కోసం ఝరికోన ప్రాజెక్టుకు తూము ఏర్పాటును సాధించడంతో పాటు, రాయచోటి పట్టణానికి త్రాగు నీటి సమస్యకు శాశ్వత, మెరుగైన పరిష్కారంగా ఝరికోన ప్రాజెక్టు ద్వారా కాకుండా వెలిగల్లు ప్రాజెక్టు నుండి త్రాగు నీరు సాధించడం ఉద్యమాలతో జరిగింది.రాష్ట్రంలో శాసనసభ నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణతో 2009 సంవత్సరంలో రాయచోటి శాసనసభ నియోజకవర్గం నుండి టి.సుండుపల్లె మండలం రాజంపేట శాసనసభ నియోజకవర్గంలోకి వెళ్ళడంతో భారీ రాజకీయ పరిణామాలతో రాజకీయ నిర్లక్ష్యానికి గురియైన సుండుపల్లె మండలం రాజకీయ అనాధగా మిగిలిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.2010 సంవత్సరం నాటికి 32 కోట్ల రూపాయల ఖర్చుతో ప్రాజెక్టు మట్టి కట్ట,మొరవ, తూము ఏర్పాటుతో పాటు నిర్మాణం పూర్తి కావడం జరిగింది .ఝరికోన ప్రాజెక్టు జల ప్రదాత, జలయజ్ఞంలో నిమగ్నమైన ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి దివంగతులు కావడంతో ఝరికోన ప్రాజెక్టు సాగునీటి కాలువల నిర్మాణానికి రాజకీయ గ్రహణం పట్టిందని బహుద జల సంరక్షణ జలసాధన సమితి ఎర్రపరెడ్డి విశ్వనాథరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తరువాత పొరుగు నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రియైన నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కలకడ,కలికిరి,కె.వి.పల్లె మండలాలైన తన ప్రాంతానికి త్రాగునీరు తీసుకెళ్ళడానికి చూపిన శ్రద్ధ సాగునీటి కాలువలు త్రవ్వడానికి చూపలేక పోయారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం 2014 ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి రావడం నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం, ఆ ఎన్నికల్లో కడపజిల్లా 10 శాసనసభ నియోజకవర్గంలోకి రాజంపేట శాసనసభ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మేడా వెంకట మల్లిఖార్జున రెడ్డి గెలుపుకు సుండుపల్లె మండల ప్రజలు కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మేడా వెంకట మల్లిఖార్జున రెడ్డి ప్రభుత్వ చీఫ్ విప్ హోదాలో పదవి ఇవ్వడం జరిగిందిగాని ఝరికోన ప్రాజెక్టు లాంటి విస్తృత ప్రజా ప్రయోజన కార్యక్రమాలు చేపట్టిన దాఖలాలు లేవు . తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఝరికోన ప్రాజెక్టు సాగునీటి కాలువలు త్రవ్వడానికి నిధులు మంజూరు చేయకపోయిన ఝరికోన ప్రాజెక్టు సందర్శించకపోయిన నేడు ప్రతిపక్ష నాయకుడి హోదాలోనైన రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల సందర్శన ఎన్నికల ముందైనా చేయడం పట్ల ప్రజలు హర్షిస్తున్నారు. ఈ సందర్భంగానైన ఝరికోన ప్రాజెక్టు సందర్శించి సాగునీటి కాలువలు వెంటనే నిర్మించాలని, 2018 సంవత్సరంలో తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం కాలంలో కరువు కాలం బహుదానది ఆధారిత ప్రాజెక్టు దిగువ ప్రాంత పొలాలు ఎండిపోతున్న నేపథ్యంలో తూము గేట్లు ఎత్తేపనిని సాంకేతిక నిపుణులతో కాకుండా తెదేపా కార్యకర్తలు మంచి పేరు వస్తుందని, ఫోటోలు దిగే ప్రయత్నంతో చేసిన పని వల్ల పాడైపోయిన గేట్లను ఆ ప్రభుత్వకాలంలోను తయారు చేయలేదు, ఈ ప్రభుత్వం కూడా తయారు చేయలేదనే విషయాన్ని స్వయంగా చూసి గుర్తించి బయట సమాజానికి తెలియజేయాలని రైతులు కోరుతున్నారు .అంతేకాకుండా వర్షాలు కురిసే కాలంలో ఆ ప్రాజెక్టు కట్టమీదకు కెళ్ళడానికి ఎటు వైపు నుంచైనా వెళ్ళడానికి దారె లేదనే విషయం స్వయంగా చూడాలని ఆయన అభ్యర్థించారు.అలాగే సుండుపల్లె మండలంలో అధిక వర్షాలు వల్ల తెగిపోయిన వై.ఆదినారాయణ రెడ్డి పింఛా ప్రాజెక్టు నేటికి పునరుద్ధరించనది, రాజంపేట మండలంలోని అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుని పోయినది ఇప్పుడైనా పరిశీలించాలని, ప్రాజెక్టు పట్ల మీకున్న ప్రేమను, నిజాయితీని చాటాలని రైతులు విజ్ఞప్తి చేశారు. సుండుపల్లె మండల ప్రజల అదృష్టమో, దురదృష్టమో తెలియదుగానీ **(మిగతా IIవ పేజీలో)**

## పంచాయతి వార్డులకు నోటిఫికేషన్

**పుల్లంపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త**

పుల్లంపేట మండలంలో గ్రామ పంచాయతి నందు ఖాళీగా ఉన్న వార్డులకు నోటిఫికేషన్‌ను వెలువరించినట్లు ఎన్నికల అధికారి, ఎంపిడిఒ రఘు ఒక ప్రకటనలో తెలిపారు. అప్పయ్యరాజుపేట గ్రామపంచాయతిలో 5వ వార్డు, కోనెయ్యగారిపల్లెలో 6వ వార్డు, పుత్తనవారిపల్లెలో 1వ వార్డు, రంగంపల్లెలో 8వ వార్డు, వత్తలూరు గ్రామ పంచాయతిలో 7వ వార్డు నోటిఫికేషన్ వెలువరించినట్లు అందుకు సంబంధించిన కాపీని ఆ ప్రకటనలో ఆయన విడుదల చేశారు. నామినేషన్లను పుల్లంపేట మండల పరిషత్ కార్యాలయంలో స్వీకరించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. నామినేషన్లు 8వ తేదిన ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, చివరి తేది ఈనెల 10వ తేది అని, పరిశీలన 11వ తేదిన, నామినేషన్లు అప్పిలేట్ చేసుకోవడానికి 12 తేది అని, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ దగ్గర, నామినేషన్ల ఉపసంహరణ ఈనెల 14వ తేది అని, తుది జాబితా అదేరోజు సాయంత్రం 3 గంటల తర్వాత వెలువరించడం జరుగుతుందన్నారు. పోటీ జరిగితే పోలింగ్ 19వ తేది ఉదయం 7 నుంచి ఒంటిగంట వరకు ఉంటుందని, ఓట్ల లెక్కింపు 19న మధ్యాహ్నం 2 గంటలకు అని ఆయన పంపిన ప్రకటనలో పేర్కొన్నారు. మిగిలిన వివరాలకు మండల పరిషత్ ఆఫీస్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

## చేనేత కుటుంబాల్లో వెలుగులు నింపుతున్న ప్రభుత్వం

### జాతీయ చేనేత దదినోత్సవ వేడుకల్లో కలెక్టర్

**కడప, ఆగస్టు 7 ప్రభాతవార్త :**



చేనేత కుటుంబాల ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి.. వారి జీవితాల్లో వెలుగులు నింపుతోందని కలెక్టర్ విజయ్ రామరాజు పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టర్ విసి హాలులో చేనేత, జౌళి సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో 9వ జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కలెక్టర్ విజయ్ రామరాజు తోపాటు రాష్ట్ర పద్మశాలీ కార్పొరేషన్ చైర్మన్ జింకా విజయలక్ష్మి, జాతీయ చేనేత ఐక్య వేదిక కన్వీనర్ అవ్వారు మల్లికార్జున, రాష్ట్ర దేవంగ కార్పొరేషన్ ఛైర్మన్ రాగా నరసింహులు, జిల్లా ఆప్కో డి.ఎం.ఓ. వి.వరప్రసాద్, ఆప్కో డైరెక్టర్ ఉదయగిరి వెంకటేష్‌లు హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మగ్గాలనే నమ్ముకొని జీవనోపాధి పొందుతున్న నేతన్నలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం "వైఎస్ఆర్ నేతన్న నేస్తం" పథకం ద్వారా మగ్గం ఉన్న ప్రతి చేనేత కుటుంబానికి ఏడాదికి రూ.24 వేల ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. చేనేత వృత్తిని ప్రోత్సహించడానికి వివిధ సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. వారి ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించడానికే రాష్ట్ర ప్రభుత్వం ఆప్కో ప్రవేశ పెట్టి.. నేతన్నలు తయారు చేసిన వస్త్రాలను ఆప్కో ద్వారా కొనుగోలు చేసి విక్రయిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాలుగా కార్మికులకు రాయితీలు ఇస్తుందని వివరించారు. అంతే కాకుండా.. మార్కెటింగ్ పరంగా.. జిల్లా యంత్రాంగం తరపున చేనేతల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఒకప్పుడు ప్రపంచ జిడిపిలో 25% వృద్ధి చేనేత పరిశ్రమ ద్వారానే అందేదని గుర్తు చేశారు. మన సంస్కృతి సంప్రదాయ చేనేత వృత్తిని పరిరక్షించుకునేందుకు.. ప్రతి చేనేత కార్మికుడు వారి వృత్తిని గౌరవ ప్రధానంగా స్వీకరించి.. ఈ తరం యువతను ప్రోత్సహించాలన్నారు. సంప్రదాయ రీతిలోనే.. అధునాతన సాంకేతికతను మేళవించి చేనేత కుటీర పరిశ్రమకు జీవం పోయాలన్నారు. సమాజంలో ప్రజలను కూడా చేనేత వస్త్రాల కొనుగోలుతో నేతన్నల ఉపాధిని ప్రోత్సహించడంతో పాటు.. చేనేత రంగాన్ని మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## ఘనంగా చేనేత దినోత్సవం



**పీలేరు, ఆగస్టు 6 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపి ప్లకార్డులతో తహశీల్దారు కార్యాలయం నుంచి క్రాసు రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సుంకర చిన్న రెడ్డిబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిబ్యాల వెంకటరమణ, పోలిశెట్టి సురేంద్ర, రమేష్, కళ్యాణ్ చక్రవర్తి, నాగరాజు, ఈశ్వరయ్య, మదనమోహన్, నాగరాజ, లక్ష్మీదేవి, రత్నమ్మ, చంద్రయ్య, సతీష్ , నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## రేడియేషన్ పట్ల ప్రజల్లో అపోహలు తొలగించాలి

### పరిశోధనలతోనే ఫలితాలు

### బార్క్ శాస్త్రసవేత్తలు ఉత్తమ్ జైన్, పృధ్వీష్ చౌహాన్‌లు

**రాజంపేట అర్బన్, ఆగస్టు 7 ప్రభాతవార్త**



ఏ రంగంలోనైనా పరిశోధనలతోనే ఫలితాలు వస్తాయని ముంబై బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్(బార్క్) డాక్టర్ ఉత్తమ్ జైన్, డాక్టర్ పృధ్వీష్‌చౌహాన్‌రాయ్ అన్నారు. సోమవారం నారంరాజుపల్లె జవహర్‌నవోదయ విద్యాలయంలో పరామణుజ్యోతి కార్యక్రమాన్ని శాస్త్రవేత్తలు ప్రిన్సిపల్ గీతాతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్ర, సాంకేతిక పరిశోధనల పట్ల అవగాహన అవసరమన్నారు. విద్యార్థులకు అవగాహన కల్పించేందుకే పరామణు జ్యోతి కార్యక్రమంలో తాము పాల్గొన్నట్లు పేర్కొన్నారు. బార్క్‌లో జరుగుతున్న పరిశోధనల గురించి వివరించారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్ అతివేగంగా అభివృద్ధి చెందుతుందని, విద్యార్థులు ఈ రంగాన్ని కెరీర్‌గా ఎంచుకోవడానికి ఉన్న అవకాశాలను, మార్గాలను శాస్త్రవేత్తలు వివరించారు. పరమాణు ఉపయోగంలో రేడియేషన్ పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాలని పేర్కొన్నారు. రేడియేషన్‌ను సక్రమ మార్గంల వాడుకున్నప్పుడు మానవ మనుగడకు ఎంతో దోహదపడుతుందన్నారు. క్యాన్సర్ లాంటి ప్రాణాంతకమైన వ్యాధుల్ని రేడియేషన్ నయం చేస్తుందని పేర్కొన్నారు. లేజర్ చికిత్సలో కూడా రేడియేషన్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అందుకే రేడియేషన్ అనగానే భయపడాల్సిన అవసరం లేదని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు అడిగిన కొన్ని సందేశాలకు శాస్త్రవేత్తలు సమాధానాలు ఇచ్చారు.

## వైసిపి ఆరాచక పాలనకు అంతిమ ఘడియలు దగ్గరపడ్డాయి

### తెలుగుదేశంలోనే రాష్ట్ర అభివృద్ధి

### మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి




గాలివీడు మండలం అరవీడులో రాష్ట్ర భవిష్యత్‌కు చంద్రబాబు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్. రమేష్ కుమార్ రెడ్డి తదితరులు

## నేతన్నను గుర్తించింది వైసీపీ ప్రభుత్వమే




## అక్రమ నిర్మాణాలపై కలెక్టర్ ఆగ్రహం

**కలికిరి, ఆగస్టు 7, ప్రభాతవార్త:**



అక్రమ కట్టడాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కలెక్టర్

కలికిరి మండల కేంద్రంలోని మదనపల్లె రోడ్డు మార్గంలో ఉన్న జగనన్న కాలనీలో అక్రమ కట్టడ నిర్మాణాలపై అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కలికిరి పంచాయతీలోని సీఎల్ఆర్‌సీ భవనం వెనక వైపున ఉన్న జగనన్న కాలనీ లేఅవుట్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ ముందు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలంలో అక్రమంగా కట్టడ నిర్మాణాలు చూసి కలెక్టర్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అక్రమ కట్టడాలు తొలగించి నిర్మాణాలు చేపట్టిన వారిపై కేసు నమోదు చేయించాలని తహసీల్దార్ భాగ్యగలతను, హౌసింగ్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా సీఎల్ఆర్‌సీ భవనానికి ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని పరిశీలించి కంచె ఏర్పాటు ఏయించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జగనన్న కాలనీకి దారిని ఏర్పాటుకు స్థలం కావాల్సి వస్తే పట్టాదారులతో మాట్లాడి ఆ స్థలానికి నష్టపరిహారం అందించి ఆ స్థలంలో దారి ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు చేపట్టడంపై హౌసింగ్ అధికారులపై కలెక్టర్ మండిపడ్డారు. ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలకు లేఅవుట్ స్థలం కేటాయించిన తరువాత ఆ స్థలంలో ఎలాంటి అక్రమ కట్టడాలు దురాక్రమణ కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత హౌసింగ్ అధికారులపై ఉంటుందన్నారు. హౌసింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయం చేసుకొని అక్రమ కట్టడాలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. అలాగే జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భాగ్యలత, ఎంపీడీవో గంగయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ వేణుగోపాల్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఈఈ చంద్రశేఖర్, డీఈ భాస్కర్, హౌసింగ్ డీఈ గోపాల్ నాయక్, ఏఈలు అబిద్, చక్రపాణి, వెంకటేష్, కలికిరి ఎస్సై ఎస్.కె.రహీముల్లా, కలికిరి మండల ఎంపీపీ నూర్జహాన్, జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్, కలికిరి పంచాయతీ సర్పంచ్ ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

## భార్యను చంపిన వ్యక్తికి యావజ్జీవ కారాగార శిక్ష

### - రూ.1.50లక్షలు జరిమానా - ప్రొద్దుటూరు 2వ ఏడీజే కోర్ట్

### - శిక్ష పడేలా చేసిన పోలీసు అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ

**కడప క్రైం, మైదుకూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త:**



మైదుకూరు మండల పరిధిలోని మిట్టమానుపల్లె గ్రామంలో 2015లో భార్యపైన అనుమానంతో వేధింపులతో జరిగిన వివాహిత హత్య కేసులో నేర నిరూపణ అయినందున ముద్దాయి అయిన భర్త పాలుగాండ్ల చంద్ర(44)కు 302, 498ఏ ఐపీసీ సెక్షన్ల కింద యావజ్జీవ కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1.50లక్షలు జరిమానా విధిస్తూ 2వ అదనపు జిల్లా కోర్టు ప్రొద్దుటూరు జడ్జీ జి.ఎస్.రమేష్‌కుమార్ తీర్పు ఇచ్చారు. కేసు వివరాల్లోకి వెళ్తే.. మైదుకూరు మండలం మిట్టమానుపల్లె హరిజనవాడలో ముద్దాయి చంద్రకు అతని భార్య సావిత్రికి అతని అన్నతో అక్రమ సంబంధం ఉందని అనుమానపడి రోకలి బండతో ఆమె తలపై కొట్టి, పిడిబాకుతో పొడిచి చంపి పారిపోయాడు. ఈ విషయాన్ని చూసిన సావిత్రి కొడుకు శివానంద ఫిర్యాది అయిన జొన్నవరం గన్నయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మైదుకూరు పోలీసులు విచారణ జరిపి సాక్షులను విచారించి ముద్దాయి పాలుగాండ్ల చంద్రను అరెస్టు చేయడం జరిగింది. సరైన సమయంలో సాక్షులను కోర్టుకు హాజరు పరచడంలో కృషి చేసిన మైదుకూరు అర్బన్ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ చలపతి, కోర్టు మానిటరింగ్ సిబ్బంది నాగరాజు, బ్రహ్మయ్య, స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ వల్లీ, రాజశేఖర్‌తో పాటు ప్రాసిక్యూషన్‌లో బలమైన వాదనలు వినిపించి ముద్దాయికి శిక్ష పడేలా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాంప్రసాద్‌రెడ్డిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## భైరవ స్వామికి మంచినీటి సరఫరా



పోరుమామిళ్ళ, ఆగస్టు 7 ప్రభాతవార్త :

పోరుమామిళ్ళ చెరువు గట్టుపై వెలసిన శ్రీ భైరవ స్వామి ఆలయానికి మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని డాక్టర్ కార్తీక్ కుమార్ ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాల నుంచి నీటి సరఫరా చేసేందుకు రాజకీయాలు మంచినీటి సరఫరా కార్యక్రమాన్ని సుముఖతం వ్యక్తి చేసినప్పటికి ఆ కార్యక్రమం వెనుకబడి పోయింది. ప్రస్తుతం భాగ్యలక్ష్మి ఆసుపత్రికి చెందిన డాక్టర్ కార్తీక్ కుమార్ మంచినీటి సౌకర్యానికి ముందుకు వచ్చి ప్రారంభించారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో ఆరుగురు అరెస్ట్

సిద్దవటం, ఆగస్టు 7, ప్రభాతవార్త:

సిద్దవటం పోలీసు స్టేషన్‌లో ఈనెల 3వ తేదీన నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో ఆరుగురిని అరెస్టు చేసినట్లు కడప డీఎస్పీ షరీఫ్ తెలిపారు. సిద్దవటం పోలీసు స్టేషన్‌లో సోమవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ సిద్దవటం మండలంలోని మాధవరం-1 గ్రామానికి చెందిన కత్తి శ్రీనివాసులు, ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం గ్రామానికి చెందిన వివాహితను వెంటపడేవాడన్నారు. ఈ విషయాన్ని ఆమె స్నేహితుడైన కడపకు చెందిన వంశీకి తెలిపిందన్నారు. ఈ మేరకు వంశీ తన స్నేహితులైన వంశీ రాహుల్, ధనుష్, నరసింహారెడ్డి, అజయ్, ముక్తియార్‌లు కులం పేరుతో దూషించి దాడి చేసి భయభ్రాంతులకు గురి చేశారన్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు సిద్దవటం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయ్యిందన్నారు. ఈ మేరకు విచారించి ఆరుగురిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తులసీ నాగప్రసాద్ పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం



ఒంటిమిట్ట, ఆగస్టు7, ప్రభాతవార్త:

మండలంలోని గొల్లపల్లి పంచాయతీలో సోమవారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు భవిష్యత్తుకు గ్యారంటీ కార్య క్రమం నిర్వహించారు.మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు,మాజీ సర్పంచ్ నరసింహాలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట ఇన్‌చార్జి ఆదేశాల మేరకు ఈ కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన మహిళకు ఆడ బిడ్డకునిది కింద నెలకు రూ.1500లు ఆలాగే తల్లి వందనం పథకం కింద మీఇంట్లో ఎంత మంది పిల్లలు వుంటే ఆంతమందికి ఒక్కోక్కరికి రూ.15వేలు, దీపంపథకం కింద సంవత్సరానికిమూడు గ్యాస్ సిలిండర్లు ఆలాగే మహిళాలకు ఉచిత బస్సు ప్రయాణము, ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం ఆందజేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలోమండల టిడిపి నాయకులు షఫీ, ఎంవిరమణ, ఆలూరి ప్రసాద్, కిరణ్‌కుమార్, మౌలాలి, వెంక టసుబ్బయ్య, కృష్ణమూర్తి, లక్ష్మినరసయ్య, నరేష్,

## టిటిడి ఛైర్మన్‌ను సన్మానించిన ఎంపిపి



పుల్లంపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త

తిరుపతి తిరుమల దేవస్థానం నూతన ఛైర్మన్‌గా నియమితులైన భూమన కరుణాకర్‌రెడ్డిని పుల్లంపేట మండల పరిషత్ అధ్యక్షుడు ముద్దా వెంకట సుబ్బారెడ్డి(బాబుల్‌రెడ్డి) కలిసి సోమవారం శాలువాతో సన్మానించారు. రెండోసారి టిటిడి ఛైర్మన్‌గా నియమితులైనందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపినట్లు ఎంపిపి పంపిన ప్రకటనలో పేర్కొన్నారు. బాబుల్‌రెడ్డితో పాటు సుదర్శన్‌రెడ్డి, రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

## దోమలు, కుక్కలు, పందుల నుండి రక్షణ కల్పించండి: సిపిఐ



పోరుమామిళ్ళ రూరల్, ఆగస్టు 07ప్రభాతవార్త:

దోమలు, కుక్కలు, పందుల స్వైరవిహారంతో ప్రాణాలు పోతున్నాయని వాటి నుండి రక్షణ కల్పించి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్‌లు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో దోమల దండు విజృంభిస్తున్నాయని, రాత్రుళ్లు స్వైరవిహారం చేస్తూ మనుషులకు ప్రాణాంతక వ్యాధులు కలిగిస్తూ ప్రాణాలు తీస్తున్నాయన్నారు. పందులు పిల్లలను కరవడం, ఎంత విలువైన వస్తువైనా ఎత్తుకెళ్తున్నాయన్నారు. బెస్తవీధి కూరగాయల మార్కెట్, క్లబ్ సెంటర్, గిరి నగర్, మహబూబ్ నగర్ ఇలా అనేక ప్రాంతాల్లో ఈ సమస్యలు తాండవిస్తున్నాయన్నారు. ఈ సమస్యలపైన స్పందించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కేశవ, పీరయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్‌కు ఢీకొన్న కారు

కాశినాయన, ఆగస్టు 07ప్రభాతవార్త:

మండలంలోని బసనపల్లె గ్రామ సమీపంలోని నాలుగు రోడ్ల కూడలిలో సోమవారం మధ్యాహ్నం ఎపి07 ఈఎఫ్ 3999 అనే కారు ఎపి04 ఎఎక్స్ 1949 అనే ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా ద్విచక్ర వాహనంలో వెళ్తున్న నాయనపల్లె గ్రామానికి బోదన పెద్ద రామయ్య (60)కు ఎడమ కాలు విరిగింది. చిన్నరామయ్యకు తలకు తీవ్రమైన గాయం తగిలింది. వారిని చికిత్స నిమిత్తం పోరుమామిళ్ళ ప్రభుత్వాస్పత్రికి 108 వాహనం ద్వారా తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బాలికలకు వ్యాస రచన పోటీలు



కాశినాయన, ఆగస్టు 07ప్రభాతవార్త:

మండలంలోని వరికుంట్ల కస్తూరిబా గాంధీ విద్యాలయంలో 9, 10, ఇంటర్ చదువుతున్న బాలికలకు సోమవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో 'మానవత విలువలపై' వ్యాస రచన పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక స్పృహ నింపడానికి ఈ పోటీలు నిర్వహించినట్లు ఆ సంస్థ గౌరవ సలహాదారులు రాజోలి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు విలువలు తప్పనిసరి అని ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు పాపిజర్ని రామకృష్ణారెడ్డి, శేషగిరి రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యానికి గురైన ఝరికోన ప్రాజెక్టు దుస్థితి

(మొదటి పేజీ తరువాయి)

మేడా వెంకట మల్లికార్జున రెడ్డి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజంపేటకు ఇంచార్జీ హోదాలో ను,2014 తెదేపా ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా గెలిపించడంతో చీఫ్ విప్ గాను, మళ్ళీ 2019 సంవత్సరం ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచిన నేపథ్యంలో రాజంపేట శాసనసభ నియోజకవర్గం చరిత్రలో నిరంతరాయంగా 13 సంవత్సరాల నిడివి కాలం అధికారపక్షంలో ఉండి అధికారాన్ని అనుభవించిన మరెవరూ లేరని, భవిష్యత్తులో కూడా మరెవరికీ రాదేమోయనే ప్రజాభిప్రాయం కాదనలేమని జల సంరక్షణ సాధన సమితి విశ్వనాథరెడ్డి తెలిపారు. ఇంత విశేష అధికారాల వ్యక్తి సుండుపల్లె మండలానికి ఏమాత్రం మేలుకలిగే పని చేయలేకపోయరంటే ఆయనకు ఇచ్చిన అధికారం ప్రజలకు ఉపయోగపడకుండా అడివి కాచిన వెన్నెల లాగా, సముద్రంలో కురిసిన వర్షాలతో పోల్చుకోవాల్సి వస్తుందని ప్రజల అభిప్రాయపడుతున్నారు ఈ పరిస్థితుల్లో ముఖ్యమంత్రిగా ఉండి చేయలేని ఈ పని ప్రతిపక్ష నాయకుడుగా ఈ మూడు ప్రాజెక్టులను చిత్తశుద్ధితో పరిశీలించి అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లతానని ప్రజలకు స్పష్టమైన ప్రకటన ద్వారా భరోసా ఇవ్వాలని రైతులు కోరుతున్నారు

## 20 సంవత్సరాలుగా బద్వేల్‌లో దళితుల అభివృద్ధి శూన్యం

### ఏపీ దళిత చైతన్య ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సొద్దల పెంచలయ్య



బద్వేలు అర్బన్, ఆగస్టు 7 ప్రభాతవార్త :

బద్వేల్ నియోజకవర్గంలో దళితులు అభివృద్ధి కొరకు జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వుడ్ చేయడమైనదనీ ఏపీ దళిత చైతన్య పోరం రాష్ట్ర అధ్యక్షుడు సొద్దల పెంచలయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల అభివృద్ధిపై ఏ నాయకుల కూడా పట్టించుకోకపోవడం దారుణం అన్నారు, రాజ్యాంగం కల్పించిన హక్కు 15 సంవత్సరాల నుండి దళితుల అభివృద్ధి ఏమాత్రం జరగలేదన్నారు. గత 15 లేదు రిజర్వుడ్ అయితే దళితులు అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి చెందుతారని ఆనాడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఎంతో దూర దృష్టితో రాజ్యాంగంలో పొందుపరిచారు. కానీ ఈనాడు బద్వేల్ నియోజకవర్గం రిజర్వుడ్ అయ్యి 15 సంవత్సరాలు పూర్తయినప్పటికీ దళితుల కోసం చెప్పుకోవడానికి ఒక్క ఎమ్మెల్యే కూడా ఎలాంటి అభివృద్ధి చేయకపోవడం చాలా బాధాకరం దళితుల అభివృద్ధి కొరకు రెండు ప్రధాన రాజకీయ పార్టీల ప్రతినిధులు సరియైన నిర్ణయం తీసుకొని బద్వేల్ నియోజకవర్గం దళితుల ఆర్థిక అభివృద్ధి కొరకు ప్రణాళికలు రచించి రిజర్వుడ్ అయినందుకు తగు న్యాయం చేయాలని పెంచలయ్య డిమాండ్ చేశారు.

## గణిత అధ్యాపకునికి పిహెచ్‌డి ప్రధానం



కడప, ఆగస్టు 7 ప్రభాతవార్త :

కడప నగర శివారులోని కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ (గణిత) విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న వై. సతీష్ కుమార్ రెడ్డికి రాయలసీమ విశ్వవిద్యాలయం (కర్నూలు) వారు పీహెచ్‌డీ డిగ్రీని ప్రధానం చేశారని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ వివిఎస్ఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగాప్రిన్సిపాల్ డాక్టర్ వివిఎస్ఎస్ మూర్తి మాట్లాడుతూ వై. సతీష్ కుమార్ రెడ్డి కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో రిటైర్ అయిన విశ్రాంతి ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ బి. రామ్ భూపాల్ రెడ్డి పర్యవేక్షణలో పరిశోధన చేయడం వలన రాయల సీమ విశ్వవిద్యాలయం, (కర్నూలు) పీహెచ్‌డీ పట్టాను ప్రధానం చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు సెమినార్స్, వర్క్ షాప్స్, కాన్ఫరెన్స్,లలో పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈ పి హెచ్ డీ డిగ్రీ పట్టా ను పొందడం పట్ల కళాశాల కరస్పాండెంట్, సెక్రటేటరి కందుల రాజేశ్వరమ్మ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి ప్రేమ్ కుమార్, హ్యూమానిటీస్, సైన్సెస్ విభాగాధిపతులు డాక్టర్ ఐ. శ్రీవాణి, సహచర కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పీహెచ్‌డీ పొందిన వారిని అభినందించారు.

## ఆగస్టు 11న మెగా జాబ్ మేళ



ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 7 ప్రభాతవార్త :

స్థానిక శ్రీ కృష్ణ గీతాశ్రమం నందు గల శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజీ నందు ఆగస్టు 11న మెగా జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు కళాశాల కరెస్పాండంట్ హరి నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో దేశవ్యాప్తంగా ఉన్న 30 కంపెనీలు పాల్గొంటునట్టు తెలిపారు. టెక్ మహేంద్ర, జియో, ముత్తూట్ ఫింకార్ప్, అమెజాన్, హెచ్డీబి, ఫైనాన్సియల్ సర్వీసెస్, మేడ్షస్, బ్లూ ఓషన్, ఫినో పేమెంట్ బ్యాంక్, మహేంద్ర హోమ్ ఫైనాన్స్ ఇలా దేశవ్యాప్తంగా ఉన్న 30 కంపెనీలు పాల్గొంటున్నట్టు తెలిపారు. ఇందులో పదవతరగతి ,ఇంటర్, డిగ్రీ, పీజీ మరియు విద్యార్హత లేని వారు కూడా పాల్గొనవచ్చు. మేనిఫ్యాక్చరింగ్ యూనిట్స్ కూడా వస్తున్నాయి కాబట్టి అందరికి అవకాశం ఉంటుందని,ఈ జాబ్ డ్రైవ్ అయ్యల రెడ్డి, కిరణ్ బాబు సీనియర్ డైరెక్టర్ ఆర్గనైజ్ చేయడం జరుగుతుందని,కావున ఈ అవకాశంను అర్హత ఉన్న యువతీ,యువకులను సద్వినియోగ పరచుకోవచ్చని కళాశాల కో ఆర్డినేటర్ గౌరీ శంకర్ తెలిపారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం పోస్టర్ల ఆవిష్కరణ



కడప కార్పొరేషన్, ఆగస్టు 7, ప్రభాతవార్త:

ఈనెల 9వ తేదీన కడప మార్కెట్ యార్డులో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని కడప మార్కెట్ యార్డు డైరెక్టర్, రక్షణ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు పల్లెకొండు సంపత్, చైతల్యలు పేర్కొన్నారు. కడప నగర మేయర్ కొత్తమద్ది సురేష్‌బాబు జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేస్తామని చెప్పారు. అవ్వారు హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు. మేయర్ కుమారుడు అమరేష్ ఋషి పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ డాక్టర్ స్త్రీల సంబంధిత వ్యాధుల వైద్యులు శిరీష, జనరల్ మెడిసిన్ డా.అర్జున్, దంతవైద్యులు అనంతరామ్‌లు శిబిరంలో పాల్గొంటారని చెప్పారు. ఉచితంగా మందులు కూడా ఇవ్వనున్నారు. ఈ అవకాశం కడప నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ బంగారు నాగయ్య, డాక్టర్స్ విభాగం అధ్యక్షులు శివా నాయక్, మార్కెట్ యార్డు డైరెక్టరఋ్లు గోపాలకృష్ణ, రామకృష్ణ, నాగేంద్ర నాయక్, సుజిత పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ చేద్దాం - పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుదాం

### డాక్టర్ పి.జోత్స్న, స్వర్ణలత



బద్వేలు అర్బన్,ఆగస్టు 7 ప్రభాతవార్త;

నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జోష్న డాక్టర్ స్వర్ణలత అన్నారు, తొట్టిగారి పల్లె, బద్వేల్ ,తాసిల్దార్ ఆఫీస్ నందు జాతీయ నులిపురుగుల దినోత్సవ ఆగస్టు 10వ తారీఖున సందర్భంగా మండల్ లెవెల్ అధికారులను సమావేశపరిచి 2 సంవత్సరాల నుంచి 19 సంవత్సరంపిల్లలకు బాలులకు, బాలికలకు రక్తహీనత కొరకు ప్రభుత్వం వారు రెండుసార్లు పాఠశాల అందు, కాలేజీలలో అంగన్వాడి సెంటర్లలో నులిపురుగుల నివారణ కొరకు ఆల్బెండజోల్ మాత్రలు మింగేయాలని పేర్కొనడమైనది. ప్రతి విద్యార్థినీ, విద్యార్థులకు మరియు చేతుల శుభ్రత పై అవగాహన కల్పించి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మధ్యాహ్నం భోజనం తర్వాత ఈనెల అనగా ఆగస్టు 10 వ తారీఖున ఆల్బెండజోళ్ళు మాత్రలు మింగించునని పేర్కొనడమైనది, ఈ కార్యక్రమంలో మండల తాసిల్దారు, మండలాభివృద్ధి అధికారి,మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్, చైల్డ్ డెవలప్మెంట్ అధికారి సహాయ సహకారములు అందించవలసినదిగా పేర్కొనడమైనది. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దారు మధుసూదన్ రెడ్డి మండల అభివృద్ధి అధికారిని మూర్జాన్, మండల విద్యాధికారి ప్రమీల, శిశు అభివృద్ధి అధికారిశ్రీదేవి, హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య మరియు ఏఎన్ఎంలు హెల్త్ సిబ్బంది జనార్ధన రావు తోపాటు పలువురు పాల్గొన్నారు.

## పూజారి వీరేశచార్యులకు అరుదైన గౌరవం



బద్వేలు అర్బన్,ఆగస్టు 7 ప్రభాతవార్త;

బద్వేలు పట్టణంలోని మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి మరియు అభయ ఆంజనేయ స్వామి దేవస్థాన అర్చకులు పూజారి వీరేశచార్యులు కు అరుదైన పురస్కారం లభించింది హైదరాబాదులోని లలిత కళాశాల సామాజిక సంస్థ మరియు రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠం వారు సంయుక్తంగా సువర్ణ కంకణముతో సత్కరించి యజుర్వేద వైదిక రత్న బిరుదును ప్రధానం చేశారు వీరు వేద పాఠశాలలో ఆరు సంవత్సరాలు విద్య సభ్యసించి వేదాలను అధ్యయనం చేసి ప్రస్తుతం బద్వేల్లో వెంకటేశ్వర స్వామి అభయాంజనేయ స్వామి వారి ఆలయ అర్చకులుగా విశేష సేవలు అందిస్తున్నారు., వారి సేవలను గుర్తించి హైదరాబాదులో జరిగిన సమావేశంలో శాలువాతో ఘనంగా సత్కరించి బహుకరించారు

## ఆటల పోటీలలో రాణించిన ఖాజీపేట దివ్యాంగ విద్యార్థులు



ఖాజీపేట, ఆగస్టు 7 ప్రభాతవార్త

కడప నగరంలోని మునిసిపల్ ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయిలో 200 మంది దివ్యాంగ విద్యార్థులకు శనివారం ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సమగ్ర శిక్ష జిల్లా పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ ఆటల పోటీలలో రన్నింగ్ రేస్ జూనియర్స్ లో మొదటి, ద్వితీయ బహుమతులు ఖాజీపేట మండలానికి చెందిన దివ్యాంగ విద్యార్థులు దక్కించుకున్నారు. సంకల్పం ఉంటే ఏమైనా సాధించవచ్చు అని మా విద్యార్థులు నిరూపించారని బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివశంకర్ అన్నారు. మొదటి బహుమతి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి కే. సంజయ్ ద్వితీయ బహుమతి డి. సోయబ్ దక్కించుకున్నారు. అమ్మాయిల జూనియర్స్ రన్నింగ్ లో దుంపలగట్టు కు చెందిన వై మహాలక్ష్మి మొదటి స్థానం దక్కించుకుంది. సీనియర్స్ రన్నింగ్‌లో ద్వితీయ బహుమతులు ఎన్.దుర్గాప్రసాద్, వి. దుర్గాప్రసాద్ దక్కించుకున్నారు.

విద్యార్థులను అభినందించిన ఎంఈఓలు నాగ స్వర్ణలత, సత్యనాగరాజు

బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సందుల శివశంకర్ రెడ్డి, దివ్యాంగ పిల్లలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి రమణమూర్తి, అనురాధ,నిర్మల ,తెరిసా దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ ఆక్రమాలపై అధికారులను నిలదీసిన వరద

### కన్నీళ్లు పెట్టుకున్న సబ్ రిజిస్ట్రార్ రామలక్ష్మి



ప్రొద్దుటూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు సబ్ రిజిస్ట్రార్ రామలక్ష్మి అక్రమాలు అవినీతిపై మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి సోమవారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరుకొని ఆమెను నిరదీశారు. ప్రొద్దుటూరు పట్టణము మరియు చుట్టుపక్కల ఐదు కిలో మీటర్ల ప్రాంతాల ప్రజలు మూడు ప్లాట్లు క్రయవిక్రయాల అనంతరం రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వచ్చిన వారిని ఎమ్మెల్యే రాచమల్లును కలవాలని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులు చెప్పడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎందుకలా ప్రజలకు చెప్పున్నారని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎమ్మెల్యే జాగీరా అని సబ్ రిజిస్ట్రార్ పై మండిపడ్డారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పూర్తిగా అవినీతిమయమైందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద ప్రశ్నలకు సమాధానం చెప్పలేని సబ్ రిజిస్ట్రార్ రామలక్ష్మి కన్నీరు పెట్టుకోవడం విశేషం. సరైన సమాధానం చెప్పకుండా కన్నీళ్లు పెట్టుకుంటే కుదరదని సమాధానం చెప్పాల్సిందేనని నిలదీశారు. సబ్ రిజిస్ట్రార్ స్పందిస్తూ నీతి నిజాయితీతో ఉద్యోగం చేస్తున్నానని మీరు ఆరోపించిన విధంగా ఈ కార్యాలయంలో వ్యవహరించడం లేదని సమాధానం ఇచ్చారు అయినా సంతృప్తి పడని వరద ఇప్పటినుండి అయినా అవినీతికి పాల్పడకుండా ప్రజలకు అసౌకర్యం కలగకుండా వ్యవహరించాలని లేదంటే ఏసీబీకి ఫిర్యాదు చేస్తానని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే స్పందన



గోపవరం,ఆగస్టు 7 ప్రభాతవార్త;

మండల ప్రజలకు ఏర్పడే సమస్యల పరిష్కారమే స్పందన ప్రధాన లక్ష్యం అని తాహశీల్దారు దామోదర్‌రెడ్డి అన్నారు. స్థానిక తాహశీల్దారు కార్యాలయంలో సోమవారం స్పందనా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ ఆయా శాఖాధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. ఇప్పటికే పలు రకాలైన సమస్యలను స్పందన ద్వారా పరిష్కరించామన్నారు.ఎంపిడిఓ హరినారాయణ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందచేసామన్నారు. పారిశుధ్యం పైన ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు.హెల్త్‌సూపర్‌వైజర్ శివరామిరెడ్డి మట్లాడుతూ ప్రతి గ్రామంలో ఆరోగ్య కార్యకర్తలు అందుబాటులో ఉన్నారన్నారు. తేలిక పాటి వ్యాదులను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ప్రభుత్వాసుపత్రిలో అవసరమైన వైద్య సౌకర్యాలున్నాయన్నారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, ఎపిఎమ్ శివప్రసాద్, ఎంఈఓ చెన్నయ్య,పసు వైద్యులు కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## బెడుసుపల్లెలో తల్లిపాల వారోత్సవాల పై ర్యాలీ



గోపవరం,ఆగస్టు 7 ప్రభాతవార్త;

మండలంలోని బెడుసుపల్లెలో సోమవారం తల్లి పాల వారోత్సవాలపై ఘనంగా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం ఆ గ్రామ అంగన్‌వాడీ రాధా ఆద్వర్యంలో జరిగింది,కార్యక్రమానికి హాజరైన ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ తల్లి పాల వల్లనే బిడ్డకు సంపూర్ణారోగ్యం లభిస్తూందన్నారు.బావి తరాల వారికి పోషక లోపాలు లేకుండా ఉండేందుకు ఎంతో విలువైన ఆహార పధార్ధాలను అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా చిన్నారులకు అందిస్తూన్నామన్నారు. ప్రదానంగా తల్లి పాల ఆవశ్యకతను వివరించరు.చిన్నారులకే కాకుండా బాలింతలకు,గర్భవతులకు,పోషక పదార్ధాలతో పాటు వారి ఆరోగ్యా విషయాల పై ప్రత్యేక శ్రద్ద వహిసూ_న్నామన్నారు.సిహెచ్ఓ గౌస్ పలు రకాలైన ఆరోగ్య విషయాలను వివరించారు.కార్యక్రమంలో రచాయిపేట అంగన్‌వాడి నాగమణి,చెన్నవరం,గోపవరం అంగన్ వాడీలు గౌరమ్మ,సత్యావతి,పరిసర గ్రామాలకు చెందిన అంగన్ వాడీలు తదితరులు పాల్గోన్నారు.

## ప్రైవేటు పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు



పోరుమామిళ్ళ, ఆగస్టు 7 ప్రభాతవార్త :

ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రైవేటు పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయని హిందూ ఉపాధ్యాయ సమితి వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు దేగల మహేష్ అన్నారు. ఒక హిందువ్వ సంస్కృతి సాంప్రదాయలను కాపాడాలని కంకణం కట్టుకున్న ఆయన రైతు యాత్ర చేపడతూ సోమవారం రామేశ్వరం గ్రామ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో ప్రైవేటు పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను ముందుకు నడిపించడం అభినందనీయమన్నారు. ఈ పాఠశాలను హిందూ ఉపాధ్యాయ సమితి ఆధ్వర్యంలో జాతీయ అవార్డును ప్రధానం చేస్తామన్నారు. అనంతరం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామక్రిష్ణను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపిడివోకు తృటిలో తప్పిన ప్రమాదం

పోరుమామిళ్ళ, ఆగస్టు 7 ప్రభాతవార్త :

పోరుమామిళ్ల ఎంపిడివో చంద్రమౌళి కారును లారీ ఢీ కొనడంతో ప్రమాదం తృటిలో తప్పింది. వివరాల్లోకి వెళ్తే పోరుమామిళ్ల ఎంపిడివో చంద్రమౌళి కడప నుంచి విధుల్లో భాగంగా పోరుమామిళ్ల వస్తుండగా మార్గ మధ్యంలో ముదిరెడ్డిపల్లె సమీపంలో లారీ ఢీకొట్టి నిలబెట్టకుండా పోయింది. కారుతో పాటు కారు వెనుకవైపు మోటార్ బైకును ఢీకొంది. దీంతో ఎంపిడివో చంద్రమౌళితో పాటు మోటారు బైకులో వస్తున్న ఇరువురుకి గాయాలయ్యాయి.

## డాక్టర్ వైఎస్ఆర్ ఏఎఫ్ఏయూలో విశ్వకవి ఠాగూర్‌కు ఘన నివాళి



వైవీయూ, ఆగస్టు 7 ప్రభాతవార్త :

భారతదేశానికి జాతీయ గీతాన్ని అందించిన గొప్ప మానవతావాది రవీంద్రనాథ్ ఠాగూర్ అని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య బి. ఆంజనేయ ప్రసాద్ అన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ లో రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.వైస్ ఛాన్సలర్ ఆచార్య బి. ఆంజనేయ ప్రసాద్ రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వైస్ ఛాన్సలర్ ఆచార్య బి. ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ విశిష్ట రచనా శైలితో నోబెల్ బహుమతిని సొంతం చేసుకుని ఠాగూర్ భారతీయ సాహిత్య ప్రతిభను ప్రపంచానికి చాటారన్నారు. నేటి తరం విద్యార్థులు ఇటువంటి వారి రచనలను సమగ్రంగా చదవడం, అధ్యయనం చేయడం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ రెడ్డి,జాతీయ సేవా పథక ప్రోగ్రామ్ ఆఫీసర్లు రమాదేవి, డాక్టర్ ఉషా మాధురీ, కోఆర్డినేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కూరగాయల సాగులో సస్యరక్షణ చర్యలు పాటిస్తే మంచి దిగుబడులు పొందవచ్చు

### ఉద్యానవన శాఖ అధికారి నాగమణి



రామాపురం, ఆగస్టు 7 ప్రభాతవార్త :

కూరగాయల సాగులో యాజమాన్య పద్ధతుల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని లక్కిరెడ్డిపల్లి ఉద్యానవన శాఖ అధికారి నాగమణి అన్నారు. సోమవారం నల్లగుట్టపల్లి గ్రామంలో కూరగాయల సాగు పైన సోమవారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూరగాయల సాగులో విత్తన శుద్ధి, ఎరువుల యాజమాన్యం, సూక్ష్మ ధాతు లోపాల నివారణ, నీటి యజమాన్యం, పంటను ఆశించే చీడ పురుగులు, తెగుళ్ల నివారణ, పూత పిందె దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి రైతులకు వివరించారు. టమోటా పంటపై సూది పురుగు, ఊజి ఈగ ఆశించడం వల్ల దిగుబడి నాణ్యత తగ్గే అవకాశం ఉంటుందని దీని నివారణకు నాణ్యమైన నారు మొక్కలను నాటుకోవాలన్నారు. ఆకుమాడు తెగులు నివారణకు కవచ్ రెండు గ్రాములు లేదా అమిస్టార్ 1 మి. లీ లేదా నాటీవో 0.5 గ్రా లేదా ప్రాపి కొనజాల్1మి లీ ని ఒక లీటర్ నీటికి కలుపుకొని 15 రోజులు వ్యవధిలో పిచికారి చేయాలన్నారు. మిరప పంటలో తామర పురుగు ఆశించి పై మడుతను కలిగిస్తాయి దీని నివారణకు అసిపేటే 1.5గ్రా.2 మి లి. రీజెంట్, లేదా పెగాసిస్ 1.25 గ్రా,0.25మి. లీ ను ఒక లీటర్ నీటికి కలిపి మార్చి మార్చి పిచికారి చేయాలన్నారు. మిరపలో తెల్ల నల్లి ఆశించి కింది ముడత కలిగిస్తాయని దీని నివారణకు మూడు గ్రాములు నీటిలో కరిగే గంధకం లేదా మెగాసిస్ 1.25గ్రా లేదా ఒబెరాన్ 1మి లీ ఒక లీటర్ నీటికి మార్చి మార్చి పిచికారి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## పరీక్షల విభాగం ఆకస్మిక తనిఖీ



వైవీయూ, ఆగస్టు 7 ప్రభాతవార్త :

యోగి వేమన యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ డిగ్రీ సమాధాన పత్రాల మూల్యాంకన కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వై వి యూ లోని ప్రధాన పరిపాలన భవనంలో సోమవారం కంప్యూటర్స్, వృక్ష శాస్త్రం, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, బయోటెక్నాలజీ పేపర్లను అధ్యాపకులు మూల్యాంకనం చేస్తున్నారు. ఉపకులపతి ఆచార్య చింత సుధాకర్ మూల్యాంకన కేంద్రానికి ఉన్నఫలంగా వచ్చారు. సమాధాన పత్రాలను పరిశీలించారు. అసౌకర్యాలు ఏమైనా ఉన్నాయా అంటూ అధ్యాపకులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు రాసిన సమాధానాలును క్షుణ్ణంగా చదివి మార్కులు వేయాలని ఆయన తెలిపారు. ప్రతిభావంతులకు న్యాయం జరిగే విధంగా మూల్యాంకనం చేయాలని అధ్యాపకులకు ఆదేశాలు ఇచ్చారు.

## జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలకు సన్మానం



ప్రొద్దుటూరు, ఆగస్టు 7 ప్రభాతవార్త :

దేశంలో రెండవ అతి పెద్ద రంగమైన చేనేతరంగం ప్రస్తుతం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతూ, కరోనా తర్వాత పూర్తిగా అతలాకుతలమై, తమ కులవృత్తిని వదిలి చేనేత కార్మికులు యితర రంగాలలోకి వలస వెళ్ళిపోతున్నారని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో చేనేతరంగం చాలా దుర్భరమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది అన్నారు. చేనేతలకు గుర్తింపుకార్డులు, నూలు మీద సబ్సిడీ, చేనేత కార్మికులకు, రూ.24000 యిస్తామని మాటలవరకే పరిమితమై ప్రభుత్వం చేతులు దులుపుకుంటున్నారు. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలకు రానున్న ఎన్నికల్లోనైనా చేనేతవర్గాల డిమాండ్లను గట్టిగా వినిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా చేనేత మీదున్న జి.ఎస్.టి.ని పూర్తిగా రద్దుచేయాలని, కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు చేనేతలకు గుర్తింపుకార్డులు జారీచేయాలని, గుర్తింపుకార్డు కలిగిన ప్రతి కార్మికుడికి 60% సబ్సిడీమీద పట్టు, జరీ, చిలుప నూలు యివ్వాలని, జౌళి శాఖ నుండి విడదీసి చేనేత మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేసి, చేనేతవర్గానికి చెందిన వ్యక్తినే మంత్రిగా నియమించాలని విద్యుత్ మగ్గాలు(పవర్ లూమ్స్) ఏర్పాటు చేసుకునే వారికి తోడ్పాటునందించాలన గుంత మగ్గం, విద్యుత్ మగ్గం వున్నవారికి 500 యూనిట్లవరకు విద్యుత్‌ను ఉచితంగా యివ్వాలని, చేనేతకార్మికుల సంక్షేమంకోసం బడ్జెట్లో ప్రత్యేకంగా కేటాయించాలని, నెలకు కనీసం నాలుగు రోజులైనా ప్రభుత్వ ఉద్యోగులు చేనేతవస్త్రాలు ధరించేలా జీ.వో. జారీచేసి చేనేతవృత్తిని బ్రతికించాలని, తమ రెక్కల్ని ముక్కలుచేసి, 45 సంవత్సరాలకే కంటిచూపును కోల్పోయి, మోకాళ్ళ నొప్పులతో, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్న నేతన్నలకు తక్షణమే పెన్షన్ ఏర్పాటుచేయాలని, చేనేతకార్మికులకు ఎంప్లాయిమెంట్ స్టేట్ ఇన్సూరెన్స్(ఈ.ఎస్.ఐ) తక్షణమే వర్తింప జేయాలన్న డిమాండ్ లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి దేవాంగ సాధికారికసమితి కడప పార్లమెంటరీ కన్వీనర్ అంపావతిన నాగసుబ్బరాయుడు, టిడిపి జిల్లా వాణిజ్యవిభాగం ఉపాధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, సిబిఎన్ ఆర్మీ ఇన్‌ఛార్జ్ సిజె.వెంకట సుబ్బయ్య, నాయకులు ఆర్.మహేష్ బాబు లు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వ పునరుద్ధరణ హర్షణీయం

వేంపల్లె, ఆగస్టు 7, ప్రభాతవార్త :

కాంగ్రెస్ అగ్రనేత, భావిభారత ప్రధాని రాహుల్‌గాంధీకి 2ఏళ్ల జైలుశిక్ష విధిస్తూ సూరత్‌కోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే విధిస్తూ సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం శనివారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో లోక్‌సభ సచివాలయం రాహుల్‌గాంధీ వాయినాడ్ లోక్‌సభ సభ్యత్వాన్ని పునరుద్దరించడం, రాహుల్‌గాంధీ పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనడం హర్షణీయం, చారిత్రాత్మకం అని ఆయన అన్నారు. ఇకనైనా బీజేపీ కక్ష రాజకీయాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు.

# పేదల గుండె చప్పుడు గద్దర్

వాల్మీకిపురం, ఆగస్టు 7 ప్రభాతవార్తః



జన నాట్యమండలి వ్యవస్థాపకుడు ప్రజాకవి గద్దర్ పేదల గుండె చప్పుడు అని రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు శివయ్య , రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు వెంకటస్వామి అన్నారు. సోమవారం స్థానిక అంబేద్కర్ బాలికల గురుకుల విద్యాలయంలో ప్రజా కవి గద్దర్ ఆకస్మిక మరణం పట్ల నివాళులు అర్పించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా యుద్ధ నౌక గద్దర్ పోరాటపటిమ, ఉద్యమ స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం కావాలన్నారు. తూటాల వంటి పాటలతో సమాజంలో చైతన్యాన్ని విప్లవాన్ని తీసుకువచ్చిన మహా ఉద్యమ నేత గద్దర్ అని, భూమి కోసం భుక్తికోసం బానిసత్వం నుంచి విముక్తి కోసం ఆయన పోరాటాలు సాగించారని సామాజిక న్యాయం కోసం పాటలతో ఉద్యమించారని పేర్కొన్నారు. ఆకస్మిక మరణంతో భౌతికంగా గద్దర్ లేకపోయినప్పటికి పాటల రూపంలో ఆయన ప్రతి గుండెలో సజీవంగా ఉంటారని గద్దర్ ఆశయ సాధన కోసం విద్యార్థులు, యువత, మేధావి వర్గం కషిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో మాల మహానాడు మండల యువజన సంఘం అధ్యక్షులు హరికష్ణ,, మండల కార్యదర్శి మధుసూదన్, విద్యార్థి విభాగం అధ్యక్షులు ప్రభాస్, అజయ్, మైనారిటీ నాయకులు నందమూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా

మదనపల్లె, ఆగస్టు 7 ప్రభాతవార్త :



సమస్యలు పరిష్కరించాలంటూ సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుద్ధ్య కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్, ఏఐటియుసి అనుబంధ జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి సురేష్‌కుమార్, మస్తాన్, దేవేంద్ర, సలీంబాషాలు మాట్లాడుతూ కార్మిక, కర్షక వ్యతిరేక విదానాలను అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈనెల 9న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు తలపెట్టిన మహా పడావులో కార్మికులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులకు కనీసం వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. అదే విధంగా హెల్త్ అలవెన్స్‌లు వర్తింప చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయడం లేదన్నారు. పోరాడి సాధించుకొన్న 44 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి నాలుగుకోడ్స్ రూపంలో కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, వాసు, వరప్రసాద్, వృద్వీరాజ్, తిరుమలమ్మ, నరసింహులు, గంగులప్ప, లోకేష్, భాగ్యమ్మ, ఇంద్రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం



మదనపల్లె, ఆగస్టు 7 ప్రభాతవార్త :

ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం ఘనంగా జరిగింది. జిల్లా అధికార ప్రతినిధి రవి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఎంఎస్‌పి జాతీయ నాయకులు నరేంద్రబాబు మాదిగ మాట్లాడుతూ మందక్రిష్ణమాదిగ నడిపిన పోరాట ఫలితమే ఆరోగ్యశ్రీ పథకం వచ్చిందన్నారు. ఆగస్టు 7న గుండెజబ్బు చిన్నారులకు ఉచిత ఆపరేషన్ చేయించాలన్న డిమాండ్‌తో మందక్రిష్ణమాదిగ ఈ ఉద్యమాన్ని నడిపారన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి రవి, కౌన్సిలర్ ప్రసాద్‌బాబు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వాసు, మనోహర్‌లు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ పోరాటాలతో ఈ పథకం అమల్లోకి వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మనోహర్, రాజా, రెడ్డిశేఖర్, లక్ష్మీపతి, రమణ, ఆటో శీనా తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ తీర్థం పుచ్చుకున్న నారెం కిశోర్‌కుమార్‌రెడ్డి

వాల్మీకిపురం, ఆగస్టు 7 ప్రభాతవార్తః



మండలంలోని తాటిగుంటపల్లె గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నాయకులు నారెం కిశోర్‌కుమార్‌రెడ్డి సోమవారం వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. గండబోయినపల్లెలో ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి ఆయనకు వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా కిశోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డిలు ప్రజలకు అందిస్తున్న సేవలతో ప్రభావితమై వైసీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. పీలేరు నియోజకవర్గంలో ముఖ్యంగా తాటిగుంటపల్లె గ్రామంలో రానున్న ఎన్నికల్లో వైసీపీకి అత్యధిక ఆధిక్యతను తీసుకొచ్చేందుకు తన వంతు కషిచేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు దండు జగన్‌మోహన్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, ద్వారకనాథరెడ్డి, ఎంఆర్‌జీ రెడ్డి, శీనా, మల్లికార్జునరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, పాల్గొన్నారు.

## నాసా కాంటెస్ట్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

మదనపల్లెక్రైం, ఆగస్టు 7 ప్రభాతవార్త :



మదనపల్లె పట్టణంలోని ప్రశాంతనగర్‌లో ఉన్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్ పాఠశాల విద్యార్థులు నాసా రూపకల్పనలో తమ ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పి జాతీయ స్థాయిలో మొదటి బహుమతి గెలుపొందారని ప్రిన్సిపాల్ శ్రీధర్ తెలియజేశారు. నాసా కాంటెస్ట్‌లో ప్రతిభ కనపరచిన విద్యార్థులతో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సభ తిరుపతిజోన్ ఏజిఎం జి.సురేష్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం సాంకేతిక రంగంవైపు అడుగులు వేస్తున్న నేపత్యంలో ప్రతి విద్యార్థి సాంకేతిక రంగంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ప్రిన్సిపాల్‌చేతులమీదుగా బహుమతులు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ భోగేష్, ఐకాన్ ఇన్‌చార్స్ నూర్ అహమ్మద్, నాసా ఇన్‌చార్జ్ సునీత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఖరీఫ్‌లో వర్షాదార పంటలు 44 శాతం మాత్రమే సాగు

పీలేరు, ఆగస్టు 7 ప్రభాతవార్తః

మండలంలో ఖరీఫ్ 2023లో వర్షాధార పంటలైన వేరుసెనగ, కంది ఇతర పంటలు 44 శాతం మాత్రమే సాగులో ఉన్నవని అందుకు ప్రత్యామ్నాయంగా రైతులు సెప్టెంబరు నెలలో ఉలవలు వర్షాధార పంటగా విత్తుకోవడానికి రైతు భరోసా కేంద్రాలలో ఉలవలు 80 శాతం సబ్సిడీతో అందుబాటులోకి రానున్నాయి. కావున రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రాలలో తమ పేర్లు ఆగస్టు 11 లోగా నమోదుచేసుకోవాలన్నారు.

## మరణించిన వ్యక్తి దహనక్రియలకు ఆర్థికసాయం

రామసముద్రం, ఆగస్టు 7 ప్రభాతవార్త :



మండలంలోని ఊలపాడు పంచాయితీలో టి.మంగమ్మ అనారోగ్యంతో మరణించడంతో ఆమె కుమారుడు మణి చేతికి దనక్రియలకు గానూ సోమవారం రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈమె వైఎస్‌ఆర్ భీమా కట్టినందుకు గానూ సర్పంచ్ రవి ఆధ్వర్యంలో ఆమె దహనక్రియలకు ఈ పదివేలు అందజేస్తున్నట్లు తెలిపారు. సిఎం జగన్‌మోహన్‌రడెడ్డి పేదలకు ఎప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో బాధిత కుటుంబసభ్యులు, ప్రజాప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శి రామక్రిష్ణవాలంటీర్లు పాల్గొన్నారు.

## 80శాతం రాయితీతో ఉలవ విత్తనాలు



వ్యవసాయ అధికారి మోహన్‌కుమార్

రామసముద్రం, ఆగస్టు 7 ప్రభాతవార్త :

వర్షాధారంగా పంటలు సాగించే రైతులకు 80శాతం రాయితీతో ఉలవ విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని వ్యవసాయ అధికారి మోహన్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఉలవ విత్తనాలకు కావాల్సిన రైతులు రైతుబరోసా కేంద్రంలో ఆధార్ కార్డు, పట్టాపాసుపుస్తకం ఈనెల 8లోపు అందజేయాలన్నారు. ఉలవ విత్తనాలు కావాల్సిన రైతులు అందరూ రైతుబరోసా కేంద్రాల్లో తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. సాగుచేయకుండా బీడుగా ఉన్న పొలాల్లో సాగు చేయడానికి ఉలవ విత్తనాలను 80శాతం సబ్సిడీపై సరఫరా చేస్తారు. దీనికిగానూ రైతులు ఆధార్‌కార్డు, పట్టాదారుపాసుపుస్తకంతో రిజిస్ట్రషన్ చేయించుకోవాలన్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగు నిమిత్తం ఉలవ విత్తనాలు ఇస్తున్నట్లు తెలిపారు. రైతు బరోసా కేంద్రాల్లో విత్తనాలు సరఫరా చేసిన తరువాత రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

## పంచాయతీని పచ్చదనంతో తీర్చిదిద్దుతాం



వాల్మీకిపురం, ఆగస్టు 7 ప్రభాతవార్తః

వాల్మీకిపురం మేజర్ పంచాయతీని పచ్చదనంతో తీర్చిదిద్దుతామని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణంలో మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలకు మొక్కలు పంపినీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం తొలిదశలో పట్టణంలో 5వేల మొక్కలును ఉచితంగా పంపినీ చేస్తున్నామని, ఈమొక్కలన్నీ పండ్ల, పూల మొక్కలన్నారు. రోడ్డుపక్కన ఈమొక్కలను నాటి సంరక్షించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి దానిని సంరక్షించుకునే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. పంచాయతీ అధికారులు సైతం శ్రద్ధ తీసుకొని పట్టణంలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా అందమైన పూల, పండ్ల మొక్కలను నాటి సరరక్షించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈకార్యక్రమంలో సీనియర్ వైకాపా నాయకులు చింతల ఆనందరెడ్డి, ఉప సర్పంచి కేశవరెడ్డి, మాజీ సర్పంచి సురేష్‌రెడ్డి, శ్రీనివాసులు, కుమార్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## పంటకోత ప్రయోగాలు పారదర్శకంగా ఉండాలి

వాల్మీకిపురం, ఆగస్టు 7 ప్రభాతవార్తః



ఆర్‌బీకేల పరిధిలో నిర్వహించే పంట కోత ప్రయోగాలు పారదర్శకంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి హేమలత అన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్‌బీకే కేంద్రంలో మండల స్థాయిలో ఇన్‌చార్జిలకు పంటకోత ప్రయోగాలపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏఓ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంటకోత ప్రయోగాలు ఎలా చేయాలి వివరాలను ఎలా అప్‌లోడ్ చేయాలనే అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఏఎస్‌ఓ శ్రీదుర్గ, ఏఈఓ నాగరాజు, మండలంలోని 12 ఆర్‌బీకేల ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధినిరోధకత లక్ష్యమే ప్రభుత్వ ధ్యేయం



పీలేరు, ఆగస్టు 7 ప్రభాతవార్తః

ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుస్సు 5వ దశ నిర్దేశించిన యాక్షన్ ప్లాన్ ప్రకారం జయప్రదం చేయాలని డాక్టర్ రమేష్‌రెడ్డి అన్నారు. నేటి నుంచి ఆరు రోజులు పాటు నిర్వహించాల్సిన ఐఎంఐ కార్యక్రమాన్ని డాక్టర్ రమేష్‌రెడ్డి జాండ్ల మొరవవడ్డిపల్లె గ్రామాన్ని పర్యవేక్షించి సిబ్బందికి సూచనలు అన్ని రకాల వ్యాక్సిన్లు సెషన్ సైట్‌లు అందుబాటులో ఉంచుకోవాలని వాటి యొక్క బ్యానర్, డిస్ప్లే బోర్డు ఏర్పాటుచేయాలన్నారు. వ్యాక్సిన్ యొక్క కోల్డుచైన్, శీతలీకరణ నాణ్యతను తనిఖీచేశారు. ఎప్పటికప్పుడు డేటాను యువిన్ పోర్టల్‌లో అప్‌డేట్ చేయడం తప్పనిసరి అని డాక్టర్ సూచించారు. ఈకార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, ఏఎన్ఎంలు ఫామున్నీసా, రేణుక, లావణ్య, రాజేశ్వరి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గద్దర్ పార్థివదేహం వద్ద నివాళి



పీలేరు, ఆగస్టు 7 ప్రభాతవార్తః

హైదరాబాద్ ఎల్బీ నగర్ గ్రౌండ్ నందు ప్రజా యుద్ధనౌక గద్దరన్న గారి పార్థివ దేహం వద్ద వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీఎం శివప్రసాద్, వీసీకే పార్టీరాష్ట్ర నాయకులు పాలకుంట శ్రీనివాసులు నివాళులు అర్పించి అనంతరం వారు మాట్లాడుతూ గద్దర్ బడుగు బలహీన వర్గాల గొంతుక అని బాబాసాహెబ్ అంబేద్కర్ కోరుకున్నటువంటి సమాజాన్ని ఆయన కన్న కలలను సహకారం చేసే విధంగా తన పాటలు, ఆటలు ద్వారా నిద్రపోతున్నటువంటి బహుజనుల్ని గాడ నిద్ర నుంచి లేపిన మధురమైన గొంతు ఇక లేకపోవడం చాలా బాధాకరమన్నారు. కుల నిర్మూలన కోసం సమ సమాజ స్థాపనకోసం తన తుదిశ్వాస వరకు అలుపెరగని పోరాటం చేస్తూ ప్రజల గొంతుకగా మారిన గద్దర్ అన్న ప్రజల గుండెల్లో ఎప్పుడూ బ్రతికే ఉంటారని ఆయన సాధన కొరకు వీసీకే పార్టీ శ్రేణులు నిరంతరం కషిచేస్తారని వీరు తెలిపారు. వీరి వెంట మురగేషన్, ప్రభు, ముత్యాల మోహన్, , తలారి కష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కలికిరిలో కేంద్ర బృందం పర్యటన

కలికిరి, ఆగస్టు 7, ప్రభాతవార్త:



కలికిరి పంచాయతీలో సోమవారం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర బృందం పర్యటించింది. ఈ సందర్భంగా కలికిరి పంచాయతీలోని కలికిరి మాదిగపల్లె, గిరిజన కాలనీ, డంపింగ్ యార్డ్ పరిసరాలను కేంద్ర బృందం టీం లీడర్ మనోజ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ పథకంపై అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీలోని హెల్త్ సెంటర్, సచివాలయాలను ప్రజలకు అందుతున్న సేవలపై కేంద్ర బృందం అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. కలికిరి పంచాయతీ సర్పంచ్ ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డిని కలికిరి పంచాయతీ ఈవోఆర్డీ గోవర్ధన్‌ను ఈవో ఉదయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు విజయేంద్ర, రిషి. శివలను కేంద్ర బృందం అధికారులు అభినందించారు. ఇదే స్ఫూర్తితో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు.

## గుట్ట స్థలం దురాక్రమణపై కలెక్టరుకు ఫిర్యాదు

కలికిరి, ఆగస్టు 7, ప్రభాతవార్త:

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీకి సంబంధించి తమ ఆధీనంలో ఉన్న గుట్ట స్థలాన్ని ఓ వ్యక్తి ఆక్రమించుకొని దారి లేకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని మర్రికుంటపల్లె పంచాయతీకి చెందిన రైతులు సోమవారం కలెక్టరు గిరిషకు గ్రీవెన్స్‌డేలో ఫిర్యాదు చేశారు. సర్వే నెంబరు 311లో ఉన్న స్థలాన్ని తమ తాత గంగయ్య అనుభవించుకుంటూ ఉండేవాడని ఆ స్థలాన్ని 2005లో భూ పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వం అమ్మిటి విమలమ్మ అనే లబ్ధిదారుకు పట్టా ఇవ్వడం జరిగింది. ఆ స్థలం పక్కన ఉన్న మరో రైతు మచ్చ వెంకటరమణ చిన్న కుమారుడైన ఎం.శ్రీనివాసులు ఆ స్థలాన్ని దురాక్రమించి తమ భూమిలోకి వెళ్లకుండా దౌర్జన్యానికి గురి చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అదే విధంగా గత కొన్నేళ్లుగా తమ ఆధీనంలో ఉన్న స్థలాలను సైతం శ్రీనివాసులు అనే వ్యక్తి ఆక్రమించుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని రైతు ఎ.సిద్ధరామయ్య, పలువురు కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన కలెక్టర్ రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి తమ భూములు తమకు అందేలా చర్యలు తీసుకుంటానని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టరుకు ఫిర్యాదు చేసిన వారిలో రైతులు ఎ.శ్రీనివాసులు, సిద్ధరామయ్య, పలువురు రైతులు ఉన్నారు.

## తంబళ్లపల్లెలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

తంబళ్లపల్లె, ఆగస్టు 7, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో సోమవారం చేనేత కార్మికులు 9వ జాతీయ చేనేత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో చేనేత కార్మికులు భారీ కేక్ కట్ చేసి కార్మిక సోదరులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేనేత కార్మికుల సంక్షేమం కోసం రూ.24వేలు పంపిణీ చేసి ఆదుకోవడం హర్షనీయమన్నారు. దశాబ్దాలుగా తంబళ్లపల్లె నియోజకవర్గంలో చేనేత కార్మికులు చేనేత వృత్తిని నమ్ముకొని జీవిస్తున్నామని ప్రభుత్వపరంగా అందుతున్న ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్క కుటుంబానికి అందడానికి సహకరించాలని కోరారు. చేనేత సంఘ నాయకులు మల్లికార్జున, శంకర్, నరసింహులు, శశికుమార్, వెంకటరమణ, రమేష్‌లు చేనేత దినోత్సవం సందర్భంగా 3 పాఠశాలలో విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో డా.వెంకటరామయ్య, మగ్గాల లక్ష్మయ్య, మణి పాల్గొన్నారు.

## రైల్వే బ్రిడ్జి ఈ సమాధానం ఏంటి?



పంతగాని నరసింహప్రసాద్

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని బుడుగుంటపల్లె పంచాయతి పరిధిలో ఉన్న రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జిపై ఎన్నోమార్లు ప్రస్తుత శాసనసభ్యునికి ప్రశ్నలు వేశామని, అయితే ఏనాడు దానికి ప్రజలకు జవాబు ఇవ్వలేదని రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ యువ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్ అన్నారు. సోమవారం కోడూరు పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు కొన్ని సంవత్సరాలుగా ఎన్నికల సమయంలో ప్రస్తుత శాసన సభ్యులు ఎన్నికల హామీల్లో భాగంగా రైల్వే అండర్‌బ్రిడ్జి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ముఖ్యంగా కాలేజి విద్యార్థులతోను, హైస్కూల్ చిన్నారులతోను రైల్వేకోడూరు ప్రజల సమక్షంలో భారీగా బ్రిడ్జిపై ఉద్యమాలను లేవనెత్తి మీ చేతగాని తనాన్ని ప్రజల్లోకి తీసుకెళతామని పంతగాని తీవ్రస్థాయిలో ఎమ్మెల్యేపై దుమ్మెత్తిపోశారు. ఇటీవల కాలంలో ఎమ్మెల్యే స్వగ్రామానికి రెడ్డివారిపల్లె బ్రిడ్జి తాను చేసిన ప్రకటనలకే సిగ్గుతో వేస్తున్నారని పంతగాని దుయ్యబట్టారు. ఏది ఏమైనప్పటికి ప్రజాదర్బార్‌లో రైల్వే సమస్యపై భారీ ఎత్తున ఉద్యమాన్ని లేవనెత్తుతామని అంతలోపుల ఎమ్మెలే య తన అభిప్రాయాని న ప్రసార సాధనాల ద్వారా తెలియజేయాలని పంతగాని అన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగు యువత రాష్ట్ర నాయకులు బొక్కసం సునీల్, సూర్యప్రకాష్‌నాయు డు, కూని చంద్రయ్య, అమర్, కస్తూరి దినేష్, కార్యకర్తలు

## ముగిసిన తల్లిపాల వారోత్సవాలు



చిట్వేలి, ఆగస్టు 7 ప్రభాతవార్త

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా వారం రోజుల పాటు కొనసాగిన తల్లిపాల వారోత్సవ కార్యక్రమాలు సోమవారం చిట్వేలి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని నక్కలపల్లె గ్రామంలో ఘనంగా ముగిసినట్లు సిడిపిఓ రాజేశ్వరి తెలిపారు. ప్ల కార్డులతో ర్యాలీ నిర్వహించి పోషకాలతో కూడిన ఆహారంపై అవగాహన కల్పించమన్నారు. బిడ్డకు తల్లిపాలు తప్పనిసరిగా తాపించాలన్నారు. మానసిక, శారీరక ఎదుగుదలకు పలు వ్యాధులను నిరోధించడంలో తల్లిపాలు దోహదం చేస్తాయన్నారు. పలు అపోహల వల్ల, ఉద్యోగ రీత్యా తల్లి పాలకు పిల్లలు దూరమవుతున్నారని, అవి మంచిది కాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ గ్రేడ్-1 సూపర్‌వైజర్ వసుంధరమ్మ, విజయకుమారి, గ్రేడ్-2 సూపర్‌వైజర్ సురేఖరాణితో పాటు అంగన్వాడి వర్కర్ విమల, హెల్పర్ లక్ష్మీతో పాటు పిల్లల తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 'స్పందన' వినతులను సత్వరమే పరిష్కరించాలి

మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి

చిట్వేలి, ఆగస్టు 7 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన 'స్పందన' కార్యక్రమానికి వచ్చే ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలని చిట్వేలి వైసిపి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి తహశీల్దారు శిరీషకు సూచించారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో తాను పాల్గొన్నారు. స్పందనకు వచ్చిన ప్రజల సమస్యలను తహశీల్దారు దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిష్కరించడంలో అలసత్వం వహించవద్దని, సత్వరమే పరిష్కరించి సంబంధీకులకు సరైన న్యాయం చేయాలని తహశీల్దారు శిరీషకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మేకా జయరామిరెడ్డి, దేవరాజ్, భాస్కర్‌రెడ్డి, ఈశ్వరయ్య, పద్మాకర్, సుధాకర్, రవీంద్ర, నాగేష్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలకు వ్యాక్సిన్ తప్పక వేయించాలి

లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 7, ప్రభాతవార్త:

ఐదు సంవత్సరాలు పూర్తయిన ప్రతి బిడ్డకు వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని ఎంఎల్‌హెచ్‌పీ సి.చంద్రశేఖర్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం వైఎస్‌ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ కేంద్రంలో దప్పేపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల పిల్లలకు గ్రామ సర్పంచ్ కేశవ చేతుల మీదుగా వ్యాక్సిన్ వేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వవెంటనే అంగన్‌వాడీ కేంద్రంలో పేరు నమోదు చేసుకోవాలని ప్రతి నెలా బిడ్డ ఎదుగుదల గురించి పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకరయ్య, అంగన్‌వాడీ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతం

దువ్వూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త:



తల్లి ప్రసవం అయిన వెంటనే పసుపు రంగు పాలు వస్తాయని వాటిని బిడ్డకు ఇవ్వడం వల్ల అమృతంతో సమానమైనవని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సౌజన్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని గుడిపాడు సెక్టార్‌లో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె గర్భవతులు, బాలింతలతో మాట్లాడుతూ బిడ్డకు ముర్రుపాలు ఇవ్వడం వలన జీవిత కాలం పనిచేసే మొదటి టీకా వంటిదన్నారు. పసికందు మెదడు చురుగ్గా పనిచేయడంతో పాటు జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. ముర్రుపాలు రోగనిరోధక శక్తిని కలిగి ఉంటాయన్నారు. తల్లిపాలు బిడ్డకు సహజమైన ఆహారం. సూక్ష్మ స్థూల పోషకాహారం కలిగి ఉంటుందని అందువల్ల బాలింతలు తప్పనిసరిగా బాలివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై వివక్ష తగదు

జమ్మలమడుగు, ఆగస్టు 7, ప్రభాతవార్త:



జమ్మలమడుగు మండలం గూడెం చెరువు గ్రామం రాజీవ్ నగర్‌లోని 8వ వార్డు దళితులపై వివక్ష చూపుతున్న వైసీపీ నాయకులు మరియు అధికారులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మేకల ఆంజనేయులు మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి ఆశీస్సులతో 8వ వార్డు మెంబర్‌గా ఎస్సీ కులానికి చెందిన మంచాల సునీతమ్మ గెలవడాన్ని జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీరు సింగంరెడ్డి భాస్కర్‌రెడ్డితో కుమ్మక్కై గడప గడపకు మన ప్రభుత్వంలో భాగంగా మంజూరైన రూ.40లక్షలతో సిమెంటు రోడ్లు వరుస క్రమంగా వేయకకుండా వైసీపీ నాయకులు చెప్పిన చోట నాసిరకంగా తక్కువ కొలతలతో వేస్తున్నారన్నారు. తక్షణమే 8వ వార్డులో సిమెంటు రోడ్లు వేయాలని అదే విధంగా అధికార పార్టీ నాయకులకు చెంచాగిరి చేస్తున్న పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీరు భాస్కర్‌రెడ్డిని సస్పెండ్ చేయాలని జమ్మలమడుగు రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం ముందు నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులుకు స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుందవరం పుష్పరాజ్, మహబూబ్ బాషా, సుబ్బమ్మ, సువర్ణ, వీరదాసు పాల్గొన్నారు.

## రవీంద్రనాథ్ ఠాగూర్‌కు ఘన నివాళి

కడప వైద్యవిభాగం, ఆగస్టు 7, ప్రభాతవార్త:



జనగణమన ఉత్తమ గీతాన్ని దేశానికి అందించిన రవీంద్రనాథ్ ఠాగూర్‌ను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖులు కొండా సుబ్బయ్య అన్నారు. సోమవారం ఠాగూర్ 83 వర్ధంతి సందర్భంగా కడప హబీబుల్లా వీధిలో ఉన్న ఎంసీపీఎస్ పాఠశాలలో ఘనంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. రాయల్ రషీద్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా కొండా సుబ్బయ్య, పాఠశాల హెచ్‌ఎం నిర్మలాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవీంద్రనాథ్ రచించిన జనగణమన గీతాన్ని ప్రపంచ దేశాల్లో కూడా గుర్తింపు పొందిందని నోబెల్ బహుమతి పొందడం విశేషమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఆర్ సంస్థ అధ్యక్షులు రాయల్ కరీముల్లా, నగర ప్రముఖులు అల్లా బకాష్, నాదెళ్ల దస్తగిరి, బాలయ్య, అమర్‌నాథ్, స్కూలు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎర్రగుడిపాడు శివాలయం నూతన విమాన గోపురం

ధ్వజస్తంభ నిర్మాణ పనులు ప్రారంభం

కమలాపురం, ఆగస్టు 7, ప్రభాతవార్త:



కమలాపురం మండలం ఎర్రగుడిపాడు గ్రామంలో పురాతన శివాలయంలో నూతన విమాన గోపురం, ధ్వజస్తంభం నిర్మాణ పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. శాంతి హోమం, కలశ పూజ కార్యక్రమాలను ఆలయ అర్చకులు త్రివిక్రం భట్టాచార్యులు ప్రారంభించారు. గ్రామస్తుల సహకారంతో ఈ నూతన విమాన గోపురం పనులు, ధ్వజస్తంభ పనులను చేపడుతున్నారు. ఈ కార్యక్రమాలకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్నేహితుల దినోత్సవ వేడుకల్లో పూర్వ విద్యార్థులు

పులివెందుల రూరల్, ఆగస్టు 7, ప్రభాతవార్త :



ప్రతి మనిషి జీవితంలో ఎంతో ఉన్నతస్థాయికి ఎదిగి ఎన్నో విజయాలు సాధించి ఉన్నతస్థాయికి ఎదిగినప్పటికీ బాల్యంలో విద్యకోసం వేసేటువంటి అడుగల్లో సంభవించినటువంటి విషయాలు మధురాతి మధుర జ్ఞాపకాలని పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ వేడుకల్లో పట్టణంలోని పాల్‌రెడ్డి మెమోరియల్ ఫంక్షన్ హాల్‌లో 1991, 1992 పదో తరగతి విద్యార్థులు స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు ఆనందంతో శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాఠశాల, కళాశాల, యూనివర్శిటీలలో విద్యార్థులు ఎందరో పరిచయం అయినప్పటికీ యుక్తవయసు నుండి వృద్ధాప్యం వరకు బాల్యంలో బాల్య స్నేహితులతో గడిపినటువంటి ఘడియలే మధురాతి మధురమైన జ్ఞాపకాలే మనసుకు చేరువై ఆనందాన్ని ఇస్తాయని, ఆనాడు ఆడిన ఆటలు బెంచ్‌మేట్స్‌తో చనువుగా ఉన్నటువంటి పరిస్థితులను నెమరు వేసుకుంటూ ఫ్రెండ్‌షిప్ డే వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మిత్రుల ఆలింగనాలు, కరచాలనాలు, ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లతో పెద్దఎత్తున ఘనంగా వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పి.గంగరాజు, అంజి, బాష, రామనాథ్, జయప్రసాద్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతం

లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 7, ప్రభాతవార్త:



తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివని లక్కిరెడ్డిపల్లె ప్రాజెక్టు అధికారిని పద్మావతమ్మ పేర్కొన్నారు. సోమవారం లక్కిరెడ్డిపల్లె వన్ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన తల్లుల సమావేశంలో ఆమె మట్లాడుతూ ప్రతి శిశువుకు ప్రకృతి అందించే అమూల్య సంపద తల్లిపాలు బిడ్డకు తల్లి పాలు అమృతంతో సమానం. ప్రేమానురాగాలతో బిడ్డకు తల్లిపాలు పట్టిస్తే జీవితాంతం ఆరోగ్యంగా మనుగడ సాగిస్తారు. శిశువు సంపూర్ణ ఆరోగ్యంతో వజ్ర సమానమైన రోగనిరోధక శక్తి పొందాలంటే తల్లి పాలు కీలకమన్నారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పడితే తల్లితో పాటు బిడ్డకు ఆరోగ్యకరమన్నారు. తల్లికి కూడా ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని శిశువుకు పాలివ్వడం తల్లి శరీరం తిరిగి సాధారణ స్థితికి చేరుకుంటుందని తెలిపారు. తల్లి పాలు ఇవ్వడం వల్ల అండ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉండే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ దాదిబీ, అంగన్‌వాడీ కార్యకర్తలు రత్నమ్మ, మల్లిక, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మంగళవారం ఓటర్ల జాబితాపై సమీక్ష

– స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సందీప్ కుమార్

తంబళ్లపల్లె, ఆగస్టు 7, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ప్రతి మంగళవారం ఓటర్ల నమోదు కార్యక్రమంపై సమీక్ష నిర్వహించాలని మండల తహసీల్దారులకు అన్నమయ్య జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సందీప్‌కుమార్ సూచించారు. సోమవారం ఆయన తహసీల్దారు కార్యాలయంలో ఆరు మండలాల తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇప్పటి వరకు ఓటర్ల నమోదు కార్యక్రమంలో చేపట్టిన సవరణలు, బీఎల్‌ఓలు చేసిన సర్వేలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు బీఎల్‌ఓలు చేసిన సర్వేలలో ఒకే గడపలలో 10 ఓట్లు మించి ఉంటే క్షేత్రస్థాయిలో విచారణలు చేసి వాటిని విభజించి జాబితా తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, ఫొటోలు కానరాకపోవడం, మరణించిన వారి ఓట్ల తొలగింపు, రాష్ట్ర సరిహద్దులో ఓట్లు అటు, ఇటు ఉండడం లాంటి 6904 సమస్యలు వచ్చాయన్నారు. ప్రతి సమస్య పరిష్కారంలో స్థానికంగా గల రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో నిష్పక్షపాతంగా పారదర్శకమైన ఓటరన్ల జాబితా తయారుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. దీంతో పాటు ప్రతి మంగళవారం జరిగే సమీక్షలో రాజకీయ పార్టీల నాయకులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. సమీక్షలో తహసీల్దారు శ్రీనివాసులు, భీమేశ్వరరావు, విద్యాసాగర్, రఫీక్, శ్రీనివాసులు, కంప్యూటర్ ఆపరేటర్లు దినకర్ కిశోర్ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



జమ్మలమడుగు, ఆగస్టు 7, ప్రభాతవార్త:

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జమ్మలమడుగు పట్టణం 3 రోడ్ల కూడలిలోని మాజీ శాసనసభ్యులు కుండా రామయ్య విగ్రహం వద్ద చేనేతలు, హస్త కళాకారులతో కలిసి బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఏపీ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ (లేపాక్షి) ఛైర్‌పర్సన్ శ్రీమతి బడిగించల విజయలక్ష్మి మరియు బడిగించల చంద్రమౌళి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు చేనేత నాయకులు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మూలె సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత వస్త్రాలను దరిద్దాం చేనేత, హస్తకళాకారులను ఆదుకుందామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ వీసీ రమణారెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ మంగదొడ్డి సింగరయ్య, సుధాకర్‌రెడ్డి, మైలవరం మండల పరిషత్ ఉపాధ్యక్షులు భీమునిపల్లి రామయ్య, సమతా దళితనేటెడ్ కమిటీ కార్యదర్శి సంతోష్, లక్ష్మిరెడ్డి, మాజీ కౌన్సిలర్ బడిగించల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనకు నిరసనగా నిరసన ర్యాలీ

కడప వైద్యవిభాగం, ఆగస్టు 7, ప్రభాతవార్త:




ఏపీ రాష్ట్ర మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు ఇల్లూరి సురేష్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ మెంబర్ డా.పాస్టర్ ప్రసాదరావు, రాష్ట్ర నాయకులు సుంకేసుల బాదుల్లా, మానవ హక్కుల కమిటీ మహిళా అధ్యక్షురాలు విమల తదితరులు మణిపూర్ ఘనటకు నిరసనగా ఆర్టీసీ బస్టాండు నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్‌లో మారణహోం మేటి జాతి వారు కూకి, నాగజాతి వారిపై జరిగించిన అనేక భయంకర సంఘటనలు వారికి నివాస స్థలాలు లేకుండా చేయడం, ఇళ్ల తగలబెట్టడం, స్త్రీలను నగ్నంగా ఊరేగించి సామూహిక హత్యాచారాలు చేయడం చాలా ఘోరాలు చేయడం దుర్మార్గమని నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ర్యాలీలో నగర అధ్యక్షురాలు శిరీష, అధ్యక్షులు పాలెం సంజీవయ్య, అడ్వకేట్ ఓబులేసు, ఎంబీసీ రాష్ట్ర నాయకులు బాదుల్లా, పాస్టర్ ప్రసాదరావు, మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షురాలు విమల, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఆర్‌టీఐ ఛైర్మన్ లక్షుమయ్య, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, దండు సంపత్, రిడిమర్ చర్చీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రంలో ఉచిత దంతవైద్య శిబిరం

వేంపల్లె, ఆగస్టు 7, ప్రభాతవార్త :



వేంపల్లెలోని భవిత కేంద్రంలో సోమవారం ఉచిత దంత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. డెంటల్ డాక్టర్ అన్వర్ ఉల్‌హక్ ఆధ్వర్యంలో దాదాపు 30మంది దివ్యాంగ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దంతాలకు హాని కలిగించే చాక్లెట్లు తినవద్దని, పండ్లు, ఫలాలు తినాలని సూచించారు. భోజనం తిన్న తరువాత కూడా దంతాలను శుభ్ర పరచుకోవాలన్నారు. దంతాలకు బ్రష్ చేసుకునే విధానం పట్ల అవగాహన కల్పించారు. అంతేకాకుండా దివ్యాంగ విద్యార్థులకు టూత్‌పేస్టు, బ్రష్‌లు అందించారు. ఎంఈవో స్టాలిన్ ఐజాక్ మాట్లాడుతూ ఏదైనా ఆహారం తిన్న తరువాత నోటిలో గోరువెచ్చని నీటితో పుక్కిలించాలని, వేపపుల్లతో శుభ్ర పరచుకోవాలని తెలిపారు. దంతాల విషయంలో వైద్యుల సలహాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టీలు యశోద, సుజాత, ఫిజియోథెరఫిస్టు డాక్టర్ ఆనంద్, సిబ్బంది పాల్గొన్నారు.

## కరుణాకర్‌రెడ్డిని సన్మానించిన మేడా, ఆకేపాటి



రాజంపేట అర్బన్, ఆగస్టు 7 ప్రభాతవార్త

తిరుమల తిరుపతి దేవస్థానం నూతన ఛైర్మన్‌గా నియమితులైన భూమన కరుణాకర్‌రెడ్డిని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలు సోమవారం కలిశారు. తిరుపతిలోని కరుణాకర్‌రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. మేడా, ఆకేపాటితో పాటు రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, మాజీ మార్కెట్‌కమిటి ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ మర్రి రవిలు కూడా కలిశారు. అనంతరం మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి తన కుమారుని వివాహ శుభలేఖను కరుణాకర్‌రెడ్డి అందజేసి వివాహానికి ఆహ్వానించారు. కరుణాకర్‌రెడ్డిని రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాలకు చెందిన పలువురు నేతలు కూడా కలిసి సన్మానించారు.

## గృహ నిర్మాణాలపై దృష్టి పెట్టండి



దువ్వూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త:

మండల పరిధిలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలో గృహ నిర్మాణాలపై దృష్టి పెట్టి పురోగతి సాధించాలని మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్ అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో గృహ నిర్మాణం, గ్రామ సచివాయలు, అలాగే వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. సచివాలయాల వారీగా అభివృద్ధి ఏ మేరకు జరిగింది మిగతా పనులు పూర్తి గురించి తెలుసుకున్నారు. అనంతరం స్పందన కార్యక్రమంలో వినతిపత్రాలు స్వీకరించారు. స్పందనలో వచ్చిన దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో తహసీల్దారు రమాకుమారి, ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, ఏఈ సుబ్రమణ్యం, శివప్రసాద్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ



రాయచోటి, ఆగస్టు 7, ప్రభాతవార్త:

రాయచోటి పట్టణం శివాలయం వద్ద సోమవారం సాయంత్రం ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ఎస్సై వినయ తుల్లా తన సిబ్బందితో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు ద్విచక్ర వాహనాల డ్రైవింగ్ లైసెన్సులు పరిశీలించారు మైనర్ పిల్లల డ్రైవింగ్ పట్ల కౌన్సిలింగ్ ఇచ్చారు ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు వాహనదారులు ట్రాఫిక్ భద్రతా నియమాలు పాటించాలని కోరారు లైసెన్స్ లేని వాహనదారులకు జరిమానా విధించారు.

## పంటల నమోదు ప్రక్రియ పకడ్బందీగా ఉండాలి

వ్యవసాయాధికారి మురళీధర్



గాలివీడు, ఆగస్టు 7, ప్రభాతవార్త:

పంటల నమోదు ప్రక్రియ పకడ్బందీగా వుండాలని మండల వ్యవసాయ అధికారి మురళీ ధర్ పేర్కొన్నారు.సోమవారం మండలంలోని కొర్లకుంట రైతుభరోసా కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లకు పంట కోత ప్రయోగాలపై మండలస్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత పంటల బీమా పథకం అమలుకు,రైతులకు బీమా పరిహారం చెల్లించడానికి పంటకోత ప్రయోగం కీలకమని అన్నారు.కనుక పంటకోత ప్రయోగాలను ప్రతీ ఒక్కరు సక్రమంగా నిర్వహించాలని,అలాగే ఖచ్చితమైన సమాచారం సేకరించాలని సూచించారు.ఈకార్యక్రమంలో స్టాటిస్టికల్ అధికారి బాలరాజు, పాల్గొన్నారు.

## 40 సంవత్సరాల అనుభవం ప్రజల మధ్య చిచ్చు పెట్టడం న్యాయమా?

అన్నమయ్య జిల్లా రైతు సలహామండలి ఛైర్మన్ పంజం



రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 7 ప్రభాతవార్త

40 సంవత్సరాల అనుభవం 14 సంవత్సరాల సిఎంగా పనిచేసిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇటీవల అంగళ్లు, తంబళ్లవారిపల్లెలో ప్రాజెక్టుల పేరుతో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిచ్చు పెట్టడం న్యాయమా అంటూ అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి నారా చంద్రబాబునాయుడుపై ఘాటైన విమర్శలను చేశారు. ఈ సందర్భంగా వైసిపి కార్యాలయంలో ఆయన పార్టీ ఆదేశం మేరకు విలేకరులతో మాట్లాడారు. అత్యంత ప్రజాధరణ కలిగిన వైసిపి ప్రభుత్వాని న్ పూర్తిస్థాయిలో పార్టీలకతీతంగా సేవ చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ప్రజాధరణ ఓర్వలేకనే తండ్రీ కొడుకులు ఒకరు ప్రాజెక్టుల తనిఖీ, కుమారుడు పాదయాత్రల పేరుతో రాష్ట్రాన్ని రచ్చుల ఖాండగా తయారు చేస్తున్నారని, ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని పంజం సుకుమార్‌రెడ్డి అన్నారు. ముఖ్యంగా పార్టీలకతీతంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కరోనా సమయంలో నవరత్నాల పథకం ద్వారా ప్రతిఒక్కరికి అభివృద్ధి పథకాలను అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అదేకోవలో రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అభివృద్ధిలో పోటీపడి పనిచేస్తున్నారని అన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు విలువ చేసే రోడ్లు, 4 సబ్‌స్టేషన్‌లు, పలు బ్రిడ్జిలు ఏర్పాటు చేసి అభివృద్ధిని చేస్తున్నారని అన్నారు. తెలుగుదేశంపార్టీ వారు ఎన్నిచేసినా వైసిపిని ఢీకొనలేరని పంజం సుకుమార్‌రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, మార్కెట్‌కమిటి ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, రమేష్, నాగేంద్ర, రాజారెడ్డి, శివారెడ్డితో పాటు వైసిపికి చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రముఖులతో ద్వారకనాథరెడ్డి మంతనాలు



రాయచోటి, ఆగస్టు 7 ప్రభాతవార్త

రాయచోటి పట్టణంలోని ప్రముఖ రాజకీయ నాయకులతో గత నాలుగు రోజుల నుంచి లక్కిరెడ్డిపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ రెడ్డి కలిసి మంతనాలు చేస్తున్నారు సోమవారం రాయచోటి పట్టణంలోని విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి నరసింహ చారి ఇంట్లో రాజకీయ చర్చలు జరిపారు తాను తెలుగుదేశం పార్టీ టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నానని టికెట్ వస్తే సహకరించాలని కోరుతున్నారు. మట్లి సర్పంచ్ నాగార్జున చారి ఆయన అనుచరులతో మాట్లాడారు గత నాలుగు రోజులుగా రాయచోటి పట్టణంలో ప్రముఖులను వ్యాపారవేత్తలను విద్యావేత్తలను ఆయన కలవడం ప్రత్యేకత సంతరించుకుంది విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి గడిగట్ట ద్వారకనాథరెడ్డికి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఆయన అనుచరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం అవగాహన సదస్సు

కాశినాయన, ఆగస్టు 07ప్రభాతవార్త:



మండలం నరసాపురంలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నరసాపురంలో స్థానిక వైద్యులు ప్రశాంతి అధ్యక్షతన నులిపురుగులు నిర్మూలన కార్యక్రమంపై ఆశా, అంగన్వాడీ, వైద్య సిబ్బంది శిక్షణ ఇచ్చారు. మండలంలోని అన్ని అంగన్వాడీ ప్రైమరీ ప్రాథమికోన్నత, అన్ని ప్రైవేటు పాఠశాలలు అన్నింటియందు ఈనెల 10న, 17న వారి స్కూల్ ఉపాధ్యాయుల ఆశా కార్యకర్తల చేత నులిపురుగుల మాత్రలు, అల్బెండోజ్ విద్యార్థులకు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి మైధిలి, మండల అభివృద్ధి అధికారి నిర్మల, మండల విద్యాశాఖ అదికారి చంద్రకళ, ఆరోగ్య విస్తరణ అధికారులు నరసింహారెడ్డి, సుబ్బరాయుడు, బి. బాలయ్య, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా లెక్చరర్ హత్యకేసులో మరో నాలుగురు అరెస్ట్

మదనపల్లెక్రైం, ఆగస్టు 7 ప్రభాతవార్త :



మహిళా లెక్చరర్ రుక్సానా హత్యకేసులో సోమవారం మరో నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్‌పి కేశప్ప, సిఐ మురళీక్రిష్ణలు తెలిపారు. పట్టణంలోని వైఎస్ఆర్ కాలనీకి చెందిన మహిళా లెక్చరర్ రుక్సానా ఇటీవల దారుణహత్యకు గురైన విషయం విధితమే. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. ఇందులో రెండు రోజుల క్రితం ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే కేసుకు సంబంధించి మరింత క్షేత్రస్తాయి దర్యాప్తు చేపట్టారు. రుక్సానా భర్త ఖదీర్ అహమ్మద్ పథకం ప్రకారమే భార్యను హత్య చేయించినట్లు దర్యాప్తులో తేలింది. కుటుంబ గొడవల్లో భాగంగా మొదటి భార్య అడ్డు తొలగించుకునేందుకు పథకం వేసి రెండో భార్య ఆయేషా కుటుంబ సభ్యులు, వారి స్నేహితులతో కలసి హత్య చేయించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ కేసులో సోమవారం ఖదీర్‌అహ్మద్, అతని అనుచరులు అయాజ్‌అహ్మద్, దాదాఫీర్, జాపర్‌బాషాలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్‌పి చెప్పారు.అయితే అయేషా సహా మరో ఏడుగురు పరారీలో ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

## నేతన్నను గుర్తించింది వైసీపీ ప్రభుత్వమే



రాయచోటి, ఆగస్టు 7, ప్రభాతవార్త:

రాయచోటి పట్టణం లో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాయచోటి శాసనసభ్యుడు గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేనేత కళాకారులు ర్యాలీని సోమవారం ఘనంగా నిర్వహించారు జూనియర్ కాలేజ్ నుంచి ర్యాలీ చేపట్టి ఎన్జీవో హెూం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో వైఎస్సార్సీపీ అధికార ప్రతినిధి విజయభాస్కర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేనేతకారులకు అండగా నిలుస్తుందని వారి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తుందని కొనియాడారు జిల్లాలో 2023 సంవత్సరం కు 6,937 మంది లబ్ధిదారులకు 16 64,88,000 రూపాయలు వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు హ్యాండ్లూమ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేనేత వస్త్రాలని స్కూలు పిల్లలకు పంపిణీ చేయాలని ప్రయత్నించారని అయితే 20 శాతం కూడా చేనేత వస్త్రాలు సప్లై చేయలేకపోవడంతో మిషన్ వస్త్రాలకు వెళ్లడం జరిగిందన్నారు ఈ కార్యక్రమానికి వీర బల్లి మండలం లోని మట్లి తోగాటపల్లి, రగిమను దిన్నేపల్లి, ఉప్పరపల్లె లలోని మహిళా నేతన్నలు పాల్గొన్నారు. కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి జడ్పిటిసి రెడ్డయ్య రాష్ట్ర తొగట వీర క్షత్రియ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి భామిశెట్టి కృష్ణమూర్తి వీరబల్లి మండలం మాజీ అధ్యక్షురాలు రెడ్డమ్మ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మోడం నాగభూషణం ప్రధాన కార్యదర్శి సంజీవ తదితరులు పాల్గొన్నారు సమావేశం అనంతరం చేనేత కళాకారులను సిబ్యాల విజయభాస్కర్ సన్మానించారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు

ఆర్డీఓ ఎంఎస్.మురళి



మదనపల్లె, ఆగస్టు 7 ప్రభాతవార్త :

ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్డీఓ ఎంఎస్.మురళి తెలిపారు. సోమవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన స్పందనా కార్యక్రమంలో ఆర్డీఓ ప్రజల నుంచి వచ్చిన వివిధ సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు స్పందనాలో ఇచ్చిన సమస్యలను పరిశీలించి పరిష్కారానికి ఆయాశాఖల అధికారుల ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అర్జీదారులు కూడా ఆధారాలతో కూడిన సమస్యలను విన్నవించాలన్నారు. ముఖ్యంగా భూ సమస్యల పట్ల తగిన డాక్యుమెంట్లను అర్జీలకు పొందుపరచాలన్నారు. ఇక సంక్షేమ పథకాలకు సంబంధించి అర్హులైన వారందరికి మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ప్రతి సోమవారం జరిగే స్పందనా కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వైసిపి ఆరాచక పాలనకు అంతిమ ఘడియలు దగ్గరపడ్డాయి

### తెలుగుదేశంలోనే రాష్ట్ర అభివృద్ధి

### మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి

గాలివీడు, ఆగస్టు 7 ప్రభాతవార్త :

రాష్ట్రంలో అరాచక పాలన అందిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని, జనం బాగుండాలంటే జగన్ ను త్వరలో జరిగే ఎన్నికలలో ఇంటికి సాగనంపాలని తద్వారా తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన సోమవారం మండలంలోని అరవీడు, పంచాయతీలో రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ, ఇదేమి కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికలలో ఒక ఛాన్స్ అంటూ ప్రజలకు మాయ మాటలు చెప్పి జగన్ ఎన్నికలలో గెలుపొందారని ఈ నాలుగు సంవత్సరాలలో జగన్ చేసిన అరాచకం ప్రజలకు అర్థం అయిపోయిందని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు వైసీపీని సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు అన్యాయానికి గురయ్యారని టిడిపి హయాంలోని ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు .తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కుటుంబంలోని విద్యార్థులందరికీ 15 వేల రూపాయలు అందించడంతోపాటు ,జిల్లా పరిధిలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 18 సంవత్సరాలు నిండిన మహిళలకు నెలకు 1500 రూపాయలు ,సంవత్సరానికి మూడు వంట సిలిండర్లు, రైతాంగానికి సంవత్సరానికి 20000 రూపాయలు అందించడం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ టిడిపి ఉపాధ్యక్షుడు మందపాటి రవీంద్రబాబు మాజీ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కెడెం లక్ష్మయ్య, మాజీ సర్పంచులు ప్రభాకర్ నాయుడు చిన్నపరెడ్డి మహమ్మద్ రియాజ్ గీదర ఈశ్వర్ రెడ్డి,మాజీ , క్లస్టర్ ఇంచార్జ్ సత్య రెడ్డి ,మాజీ వర్క్స్ బోర్డ్ మెంబర్ మహబూబ్ బాషా, టిడిపి నాయకులు సురేష్ బాబు, కృష్ణారెడ్డి ,నాగేంద్ర, భాస్కర్ రెడ్డి , చెన్న కృష్ణారెడ్డి శంకర ఆనందబాబు రెడ్డప్ప సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

## రెండు పంటలకు నీరిచ్చిన ఘనత వైకాపా ప్రభుత్వందే : ఎమ్మెల్యే



చాపాడు, ఆగస్టు 7 ప్రభాతవార్త :

ఖరీఫ్, రబి పంటలకు నీటిని ఇచ్చిన ఘనత వైకాపా ప్రభుత్వం దేనిని మైదుకూరు ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని వెదురూరు గ్రామ సచివాలయ పరిధిలో21.80 లక్షల రూపాయలతో విలేజ్ హెల్త్ క్లినిక్,20.80 లక్షల రూపాయలతో రైతు భరోసా కేంద్రాన్న వ్యవసాయ సలహాదారు ఇరగమ్ రెడ్డి తిరుపాల్రెడ్డితో పాటు, సంబటూరు ప్రసాద్ రెడ్డితో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ప్రామాణికంగా అన్ని వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులు విత్తనాలు పురుగుమందులు మండల కేంద్రానికి వెళ్లవలసిన అవసరం లేకుండారైతు భరోసా కేంద్రాల ద్వారా అందించడం హర్షించదగ్గ విషయం అన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలను కలుపుతూ అనుసంధానంగా రోడ్లు నిర్మించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మయ్య. అన్నవరం రామ్మోహన్ రెడ్డి, పాలెంపల్లి చిన్న వీరారెడ్డి. మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కల్తీ లేని విత్తనాలు, ఎరువులు రైతులకు అందించడమే లక్ష్యం



కమలాపురం, ఆగస్టు 7, ప్రభాతవార్త:

కల్తీ లేని విత్తనాలు, ఎరువులు రైతులకు అందించడమే లక్ష్యంగా డా.వైఎస్ఆర్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ పని చేస్తుంది. సోమవారం కమలాపురం మండలంలోని నియోజకవర్గ స్థాయి డా.వైఎస్ఆర్ ఇంటిగ్రేటెడ్ అగ్రీ ల్యాబ్ నందు జిల్లాలో అన్ని నియోజకవర్గ స్థాయి ల్యాబ్‌లలో పని చేస్తున్న వ్యవసాయాధికారులు మరియు విస్తరణాధికారులు ఆరు రోజుల శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా రాష్ట్ర ఉద్యాన సలహాదారు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి అయితా నాగేశ్వరరావు మొదటి రోజు శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. సీఎం తీసుకున్న ఈ నిర్ణయం చాలా మంచిదని తెలిపారు. మన కమలాపురం ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింట్ ల్యాబ్ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండడం గర్వంగా ఉందని తెలిపారు. జిల్లా వ్యవసాయాధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం కల్తీ లేని ఎరువులు, విత్తనాలు రైతులకు అందించడానికి నియోజకవర్గ స్థాయిలోనే ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింట్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి శిక్షణా కార్యక్రమం కొత్త విషయాన్ని నేర్చుకునేందుకు దోహదపడుతుందని తెలిపారు. కమలాపురం వ్యవసాయ సంచాలకులు ఎ.వి.నరసింహారెడ్డి మాట్లాడుతూ ఒక నెల ముందుగానే సీడ్ శ్యాంపుల్స్ రైతు నుంచి తెచ్చుకొని పరీక్ష చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లాలో అన్ని నియోజకవర్గ స్థాయిలో ఉన్న ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ వ్యవసాయాధికారులు విస్తరణాధికారులు పాల్గొన్నారు.

## చైన్ స్నాచర్లు అరెస్ట్

– రూ.5లక్షలు విలువైన బంగారు ఆభరణాలు, బైకు స్వాధీనం



కడప క్రైం, ఆగస్టు 7, ప్రభాతవార్త:

రిమ్స్ పరిధిలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇరువురు ముద్దాయిలు అనుమానాస్పదంగా ఉండడంతో రిమ్స్ పోలీసు స్టేషన్ సీఐ కె.రాచంద్ర వారిని అదుపులోకి తీసుకొని విచారించారు. ఆయన వివరాల మేరకు ముద్దాయిలు ఆకుల అహ్మద్, శ్రీకాంత్‌లు డిగ్రీ, డిప్లొమో వకు చదువుకున్నారని సీఐ తెలిపారు. వారు స్కూలులో చదువుకున్న సమయంలో స్నేహితులు కావడంతో కలిసి తిరిగే వారు. ఈ నేపథ్యంలో చెడు వ్యసనాలకు బానిసలు కావడం జరిగింది. ఒంటరిగా ఉన్న మహిళలను టార్గెట్ చేసి మోటారు సైకిల్‌లో వచ్చి వారి మెడలోని బంగారు చైన్లను దొంగతనం చేస్తూ ఉండేవారు. ఈ క్రమంలోనే గతంలో చిన్నచౌకు పోలలీసు స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడ్డారు. ఈ ఘటనలపై కేసులు కూడా నమోదు చేయడం జరిగిందన్నారు. వారి వద్ద నుంచి బంగారు సరుడు, బంగారు చైను, 2 లక్ష్మీ కాసులు, 2 తాళిబొట్లు కలిగిన సరుడు, 2 మోటారు బైకులు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. సుమారుగా 5లక్షలు విలువ చేసే బంగారు, రూ.2లక్షలు విలువ చేస్తాయన్నారు. ముద్దాయిలను అరెస్టు చేయడంలో కృషి చేసిన సీఐ రామచంద్ర, ఎస్సై నారాయణ, ఎస్సై ప్రతాప్‌రెడ్డి, సిబ్బంది, కమాండ్ కంట్రోల్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.